RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

12 డిసెంబర్ 2024 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:165

## హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట



హైదరాబాద్, డిసెంబర్ 11)సీనియర్ నటుడు మోహన్?బాబు హైకోర్టులో లంచ్? మోషన్? పిటిషన్ దాఖలు చేశారు. రాచకొండ పోలీసుల నోటిసులపై స్టే ఇవ్వాలని ఆయన తన పిటిషన్?లో కోరారు. మోహన్?బాబు పిటిషన్?పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణను ఈనెల 24కి హైకోర్టు వాయిదా వేసింది. అప్పటివరకు పోలీసుల ముందు హాజరుకు మినహాయింపునిచ్చింది. హైకోర్టులో మోహన్? బాబుకు ఊరట పోలీసులు మోహన్?బాబుకు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే విధించింది. రెండు పరస్పర ఫిర్యాదులపై నమోదైన కేసులు కాకుండా మోహన్?బాబుపై మరో కేసును నమోదు చేశామని పీపీ కోర్టుకు తెలిపారు. జర్నలిస్ట్?లపై దాడి చేసిన కేసులో మరో క్రిమినల్? కేసు నమోదు చేశామని జీపీ హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పోలీసుల నోటీసులు అందుకున్న మనోజ్? బుధవారం విచారణకు హాజరయ్యారని జీపీ తెలిపారు. మోహన్?బాబు ఇంటివద్ద పోలీస్? గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది నగేశ్? కోరగా అలా చేయడం సాధ్యం కాదని పీపీ తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఓసారి గస్తీ పోలీసులు ఇంటివద్దకు వెళ్లి వస్తున్నారని పీపీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఈనెల 24 వరకు పోలీసుల ముందు హాజరుకు మినహాయింపు ఇస్తూ తదుపరి విచారణను డిసెంబర్? 24 కి వాయిదా వేసింది

## యూపీఎస్సీ మెయిన్స్ విజేతలకు సీఎం రేవంత్ అభినందనలు




యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రాప్తెంకి సుధాకర్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## పెరటి కోళ్ల పెంపకం మదర్ యూనిట్ నుండి బ్యాక్ యాడ్ పౌల్ట్రీ లబ్ధిదారులకు కోడి పిల్లలను సీతక్క పంపిణీ



**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 11** : మంచిర్యాల జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో వెన్నెల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టినటువంటి పెరటి కోళ్ల పెంపకం మదర్ యూనిట్ నుండి బ్యాక్ యాడ్ పౌల్ట్రీ లబ్ధిదారులకు కోడి పిల్లలను రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తిలో 17 రకాలైన పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది ఈ పథకాల్లో భాగంగా మదర్ యూనిట్ కోళ్ల పెంపకం అలాగే పెరటి కోళ్ల పెంపకం కూడా చేపట్టడం జరిగింది. ఇది మండలానికి ఒక యూనిట్ ఇచ్చినారు వెంకటాపూర్ మండలం చందన గ్రామ సమైక్య రుద్రమదేవి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలకు ఈ యొక్క యూనిట్ 2,91,000 శ్రీనిధి ద్వారా ఋణం ఇవ్వటం జరిగింది. 45 రోజులు కోడి పిల్లలు పెంచిన తర్వాత బ్యాక్ సైడ్ పౌల్ట్రీగా మండల పరిధిలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘ సభ్యులకు ఈ యొక్క కోడి పిల్లలు 50 నుండి 100 కోడి పిల్లలు ఒక యూనిట్ గా బ్యాంకు లింకేజీ,శ్రీనిధి ద్వారా లోను ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం బాయిలర్ కోళ్లు తినడం ద్వారా అనేక రోగాలు పాలవుతున్నారని ప్రజలు తెలుసుకోవడం అందుకనే పెరటి కోళ్ల పెంపకం వైపు ఎక్కువ మగ్గుచూపుడం ద్వారా మహిళా సంఘ సభ్యులకు అదనపు ఆదాయంగా దీన్ని చేకూర్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇటువంటి అవకాశాలు భవిష్యత్తులో మన జిల్లాలో ఉన్నటువంటి మేడారం జాతరకు ఆ సమయంలో పౌల్ట్రీ పెంపకం చేపట్టడం ద్వారా మహిళలు అదనపు ఆదాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, అదనపు డి ఆర్ డి ఓ బాలస్వామి,డిపిఎం లీలా కుమారి ఏపిఎం అలవాల రవి మండల సమైక్య అధ్యక్షురాలు అజ్మీర కవిత, ఉపాధ్యక్షురాలు రామిండ్ల జ్యోతి కార్యదర్శి నరికే కవిత సిసిఐలయ్య సిసి సమ్మక్క సీసీ కవిత గ్రామ సమైక్య పాలకవర్గ సభ్యులు మండల మహిళా సంఘ సభ్యులు మండల పరిషత్ అధికారి మండల పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### పౌరసత్వ జన్మహక్కును తొలిగించే ఆలోచనలో ట్రంప్ !

న్యూయార్క్ డిసెంబర్ 11 అమెరికాలో జన్మించిన వారికి పౌరసత్వాన్ని ఇచ్చే విషయం తెలిసిందే. పేరెంట్స్‌కు పౌరసత్వం లేకున్నా.. అమెరికాలో పుట్టే పిల్లలకు పౌరసత్వం ఇస్తున్నారు. 150 ఏళ్ల నుంచి అమలులో ఉన్న ఆ రాజ్యాంగ హక్కును ఇప్పుడు కాబోయే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తొలగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పౌరసత్వ జన్మహక్కు హాస్యాస్పదమైందని, జనవరి 20వ తేదీన బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ హక్కును ట్రంప్ కాలరాస్తారని భావిస్తున్నారు. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌ను మార్చేస్తామని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని, కానీ ఏదో ఓ సందర్భంలో అంతం కావాలన్నారు. తొలి దశ అధ్యక్ష ఎన్నికల సమయంలోనూ పౌరసత్వ అంశాన్ని ప్రస్తావించారు. 14వ సవరణ ద్వారా పౌరసత్వ జన్మహక్కును రాజ్యాంగంలో పొందుపరిచారు. అమెరికా చట్టాల కింద ఆ హక్కును పటిష్టంగా అమలు చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ చట్టాన్ని రద్దు చేయడం అంటే, చాలా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పౌరసత్వ జన్మహక్కు వల్ల.. గర్భంతో ఉన్న విదేశీ మహిళలు.. అమెరికాలోకి ఎంటర్ అయి ఇక్కడ పిల్లలను ప్రసవించిన తర్వాత మళ్లీ వెళ్లిపోతున్నారని, అందుకే ఆ విధానాన్ని మార్చాలని ట్రంప్‌తో పాటు ఇతర పార్టీలు ఆలోచిస్తున్నాయి.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## రాష్ట్ర రెవెన్యూ, సమాచార,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 11 :** గూడు లేని నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,అందించేందుకు కృషి చేస్తుందని, ఈ క్రమంలో అర్హత గల వారికి ఇండ్లు మంజూరు చేసే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టి.జి.పి.ఎస్.సి. చైర్మన్ బుర్ర వెంకటేశం,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్-2, డైట్ చార్జీల పెంపు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ,సమాచార, హౌసింగ్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80 లక్షల దరఖాస్తులు అందాయని, ఈ దరఖాస్తులకు సంబంధించి సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఇందులో దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్లో నమోదు చేసి అర్హత గల వారికి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వేయర్ను కేటాయించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రతి రోజు కనీసం 25 ఇండ్ల చొప్పున 10 నుండి 20 రోజుల లోగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని, సర్వే నిర్వహించే ప్రాంతాలలో ఒక రోజు ముందుగా ప్రజలందరికీ తెలిసేలా టాం-టాం నిర్వహించాలని తెలిపారు. యాప్ వినియోగంపై సర్వేయర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణపై దరఖాస్తుదారులకు అనుమానాల నివృత్తి కొరకు టోల్ ఫ్రీ నంబర్ను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. యాప్లో దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేసేలా శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు,ఆదర్శ పాఠశాలలు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఈ నెల 14వ తేదీ నుండి 40 శాతం పెంచిన డైట్ చార్జీలు అమలు చేయడం జరుగుతుందని, కార్యక్రమం ప్రారంభోత్సవం రోజున విద్యార్థుల తల్లిదండులను కార్యక్రమానికి ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కార్యక్రమానికి వచ్చిన వారికి ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ రాష్ట్రంలో కొనసాగుతుందని, ఇప్పటి వరకు 99.9 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2 రోజులలో పూర్తి చేయాలని,సర్వే వివరాలు అందని ప్రముఖులను గుర్తించి వివరాలు సేకరించాలని,సర్వేకు సంబంధించి వివరాలు అందించని వారి దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాలలో స్వీకరించి పరిశీలించాలని తెలిపారు. టి.జి.పి.ఎస్.సి. చైర్మన్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని,ఈ క్రమంలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్ష కొరకు రాష్ట్ర వ్యాప్తంగా 1 వేయి 368 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 5 లక్షల 51 వేల 943 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈసారి పరీక్షలలో ప్రతి అభ్యర్థికి వారి వివరాలతో ఓ. ఎం.ఆర్.షీట్ అందించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడంతో పాటు రవాణా,వైద్య సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా,త్రాగునీరు ఇతర వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని నిబంధనల ప్రకారం అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ 3 కిలోమీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్ష కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని,పోలీసు బందోబస్తు,రవాణా ఇతర వసతులపై ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి లు హౌసింగ్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

12 డిసెంబర్ 2024 గురువారం

# ప్రజారోగ్యమే ప్రపంచ శాంతికి మూలం

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్‌న "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2024 థీమ్‌గా "ఆరోగ్యం - ప్రభుత్వ కనీస బాధ్యత" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలుతెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేదని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సకల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్థిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి.

## ప్రపంచ వ్యవసాయ గణన శిక్షణ
## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మొహ్మద్ ఖాసీం




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 11 :** 11వ ప్రపంచ వ్యవసాయ గణన 2021-22లో 2వ దఫా శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మొహ్మద్ ఖాసీం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,పర్యవేక్షణ అధికారులకు జిల్లా శిక్షకుడు,హాజీపూర్ ఎం.పి.ఎస్.ఓ. బి.మోహన్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామ యూనిట్గా తీసుకొని సర్వే నంబర్ల వారిగా పంట సాగు వివరాలు,నీటి పారుదల,రైతు సామాజిక,ఆర్థిక స్థితిగతులు, వ్యవసాయదారుడు ఉపయోగిస్తున్న పనిముట్లు,ఎరువులు,యాంత్రీకరణ,ఇతర వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. గణన ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలని,ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి పథకాలలో కీలకపాత్ర ఉంటుందని వ్యవసాయ గణన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మొదటి దఫాలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే 2వ స్థానంలో ఉండటంలో అధికారుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన,జిల్లా గణాంక అధికారి జి.సత్యం, ఉప గణాంక అధికారులు,క్రాప్ బుకింగ్ నోడల్ అధికారులు,మండల వ్యవసాయ అధికారులు,మండల ప్రణాళిక,గణాంక అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండౌమెంట్ చైర్మన్ మత్తమరి సత్తిబాబు కూతురు ఎంగేజ్మెంట్ కువెళ్లి కాంగ్రెస్ నాయకులు




**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 11** : ఎండోమెంట్ చైర్మన్ మత్తమరి సత్తిబాబు కూతురు ఎంగేజ్మెంట్ కు వెళ్లి ఆశీర్వదించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు ఎండి అఫ్జల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు గౌస్ భాయ్ టి పి సి సి ప్రచార కమిటీ కార్యదర్శి నాతరి స్వామి టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి చిలుముల శంకర్ పొట్ల సురేష్ ఎక్స్ కౌన్సిలర్ జిలకర వాసు ఎక్స్ కౌన్సిలర్ ఎనగందుల వెంకటేష్ ఎక్స్ కౌన్సిలర్ ఎండి జావిద్ ఎండి వాజిద్ నక్క కృష్ణ కుమ్మరి శంకర్ జమ్మికుంట నాగేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## ఎక్సైజ్ ఎస్ ఐ సౌమ్య




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజా బలం ప్రతినిధి డిసెంబర్ 11** వీణవంక మండలంలోని గన్ముకుల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో గంజాయి, డ్రగ్స్ మాదకరం నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి సదస్సులో గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల అలవాటు పడకుండా యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సౌమ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఎక్సైజ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఐలయ్య కానిస్టేబుల్ ఎండి ఫయాజుద్దీన్ ఏ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అర్థ రాత్రి పసికందు ప్రాణాలు కాపాడిన నిర్మల్ పోలిస్




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**స్థానిక నిర్మల్ ప్రసుతి ఆసుపత్రిలో కొన్ని గంటల క్రితం పుట్టిన పసికందుకు ఏ నెగిటివ్ ప్లెట్లెట్లు అవసరం కాగా వారు ఎంత వెతికినా ఆ రక్త అరుదుగా ఉండటం వలన దొరకని కారణంగా సమాచారం అందిన వెంటనే అర్థ రాత్రి అని కూడా చూడకుండా ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ అర్థ రాత్రి 12 గంటల సమయంలో ప్రభుత్వ రక్త నిది కేంద్రానికి వెళ్లి రక్త దానం చేసి ఆ పసికందు ప్రాణాలు కాపాడాడు. పేషెంట్ వాళ్ళు వాటికి ప్రత్యేక అభినందనలు తెలిపిన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రక్త దానం చేయండి నిండు ప్రాణాలు కాపాడండి. మీ నిర్మల్ పోలిస్

## గ్రూప్ 2 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలి స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు,లోకల్ రూట్ ఆఫీసర్ లు, జాయింట్ రూట్ ఆఫీసర్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ నెల 15,16న నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలకు జిల్లాలో 8080 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకు గాను నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా లు,త్రాగునీరు, వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. పరీక్ష పత్రాల రవాణా భద్రతపై పర్యవేక్షణ చేయాలన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అనంతరం గ్రూప్ 2 నిర్వహణలో తీసుకోవలసిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహనా కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ పీజి రెడ్డి, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్ లు,రూట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన కీచక తనయుడి అరెస్ట్



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..08.12.2024** రోజున రాత్రి సమయం లో నిర్మల్ జిల్లా ముటాపూర్ గ్రామానికి చెందినా గుర్రం వెంకవ్వ తన కుమారుడు అయిన గుర్రం ముత్యం మద్యం సేవించడానికి డబ్బులు అడగగా ఆమె ఇవ్వక పోవడం తో,గుర్రం ముత్యం ఆమె దగ్గర ఉన్న బీరువా తాళం తీసుకొని అందులో ఉన్న డబ్బులు తీసుకుంటూ అందులోని అప్పు పత్రాలను చింపుతుండగా,గుర్రం వెంకవ్వ అడ్డుపడగా అక్కడే ఉన్న గొడ్డలి తో గుర్రం ముత్యం తన తల్లి పై దాడి చేయగా ఆమెకు తలకు మరియు శరీర ఇతర భాగాలకు రక్త గాయాలు అయినవి, అదే సమయం లో గుర్రం ముత్యం కుమారుడు(గుర్రం మనిదిప్)తన ఇంటికి వచ్చి నానమ్మ ను ఎందుకు కొట్టుతున్నావ్ అని అడగటం జరిగింది. ఇది మా తల్లి,కొడుకు ల పంచాయతి నీకెందుకు అని అని కుమారుడిని తో తండ్రి గుర్రం ముత్యం తిడుతూ గొడవ పడినాడు. అప్పుడు గుర్రం మనిదిప్ తన నాన్న ను చంపుటకు ఇదే మంచి అవకాశం అని అనుకోని,గుర్రం ముత్యం యొక్క గొంతు పట్టి గట్టిగ పిసికినాను,అతను కింద పడిపోగా గుర్రం మనిదిప్ తన ఇంటి లో ఉన్న తన అమ్మ చీర తీసుకొని అతని తండ్రి మెడ చుట్టూ బిగించి చంపాలని గట్టిగ లాగినాడు గుర్రం ముత్యం కొద్దిసేపు గిల గిల కొట్టుకొని మరణించినాడు.

గుర్రం మనిదిప్ తన తండ్రిని ఇంట్లో పడుకోబెట్టి అతని పై ఒక బ్లాంకెట్ కప్పినాడు తర్వాత గుర్రం మనిదిప్ తన నానమ్మ ను దేవేందర్ రెడ్డి హాస్పిటల్ కు తీసుకొని వచ్చి తన నానమ్మ ప్రమాదవశాత్తు బాత్రుం నందు పడినది అని చెప్పి అడ్మిట్ చేసి పారిపోయినాడు.

గుర్రం ముత్యం వరుసకు అన్న అయినటువంటి గుర్రం రాజేశ్వర్ వెంటనే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లయింట్ ఇవ్వటం జరిగింది .జి.లింబాద్రి ఎస్ఐ కేసు నమోదు చేసినారు. తక్షణమే స్పందించిన నిర్మల్ రూరల్ సిఐ రామ కృష్ణ,ఎస్ ఐ లింబాద్రి లు తన సిబ్బంది తో చాకచక్యం నేరస్తుడిని హత్య జరిగిన 24 గంటల లో అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినారు.

ఇట్టి కేసులో చురుకుగా బాధ్యత నిర్వర్తించిన ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, ఎస్ఐ లింబాద్రి మరియు సిబ్బంది నీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు

## బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి అధికారులకు వినతి పత్రాన్ని అందించిన ఎండీ నయీం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 11 :**ఊరు మందమర్రి చెరువు ప్రాంతం బఫర్ జోన్ లో తవక్కల్ పాఠశాల బహుళ అంతస్థుల నిర్మాణాలు, అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా కట్టారని వీటిని కూల్చివేయాలని బుధవారం మందమర్రి మున్సిపల్ కమిషనర్, తహసీల్దారు, ఇరిగేషన్ ఏఈ లకి చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏం.డి నయీం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎండి నయీం మాట్లాడుతూ వర్షాకాలంలో మొదలైన సర్వే ఇప్పటి వరకు కూడా జరగకుండా అధికారులు ఆలస్యం చేస్తూ వస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఊరు మందమర్రికి సంబంధించిన సర్వే త్వరగా జరపాలని అలాగే బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, దీనికి పర్మిషన్ ఇచ్చిన అధికారులపై కూడా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపా.

## కుటుంబం ఆత్మహత్యాయత్నం ముగ్గురు మృతి.. ఒకరి పరిస్థితి విషమం

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఒక కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. తండ్రి సముద్రాల మొండయ్య ( 60) భార్య శ్రీదేవి (50), కూతురు చిట్టి (30) వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. కుమారుడు శివప్రసాద్( 26 ) ఆరోగ్య పరిస్థితి విషమంగా వుంది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి

గొల్లపూడి మారుతీరావు పరిచయం అక్కరేలేని పేరు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయనలో ఉన్న ప్రతిభ అనన్య సామాన్యం. సంపాదకుడు, వ్యాఖ్యాత, పాత్రికేయుడు, సినిమా మాటల రచయితగాను నటుడిగానూ సుపరిచితుడు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన కృషి సాటి రానిది. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశాడు. రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరు గా, 'ఆంధ్రప్రభ' (దినపత్రిక) ఉపసంపాదకుడిగా పనిచేశాడు. సినిమా రంగంలో ఆయన మొట్ట మొదటి రచన 'డాక్టర్ చక్రవర్తి'కి ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మరో మూడు నందులు అందుకున్నాడు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకాలు విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి. గొల్లపూడి మారుతీ రావు 1939 ఏప్రిల్ 14న విజయనగరంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో అన్నపూర్ణ, సుబ్బారావులకు జన్మించాడు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోఆయన విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్‌సీ (ఆనర్స్) చేశాడు. మారుతీరావు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 1960 జనవరి 13వ తేదీ చిత్తూరులో పత్రిక మరో ఎడిషన్ ప్రారంభించినపుడు, సంపాదకవర్గంలో పనిచేశాడు. తరువాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారాడు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశాడు. పదోన్నతి పొంది, సంబల్‌పూర్ వెళ్లాడు. తరువాత చెన్నై, కడప కేంద్రాలలో కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1981లో ఆకాశవాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందాడు. ఇరవై సంవత్సరాలు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ చేశాడు. విద్యార్థి దశలో ఉండగానే పలు నాటకాలలో విభిన్న పాత్రలు పోషించి మెప్పించాడు. భమిడిపాటి రాధాకృష్ణ రచించిన 'మనస్తత్వాలు' నాటకం ఆంధ్ర అసోసియేషన్, కొత్తఢిల్లీ వారికోసం ప్రదర్శించాడు. ఆ అసోసియేషనుకు వి.వి.గిరి అధ్యక్షుడు.చైనా ఆక్రమణపై తెలుగులో మొట్టమొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరి లలో ప్రదర్శించగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధానమంత్రి రక్షణ నిధికి ఇచ్చాడు. మారుతీరావు రాసిన తొలి కథ 'ఆశాజీవి'. చైనా విప్లవంపై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం 'వందే మాతరం'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది. నాటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పి.వి. నరసింహారావు దానికి ఉపోద్ఘాతం రాశాడు. 1959, డిసెంబరు 16న 'రాగరాగిణి' అనే నాటకం అప్పటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదుట ప్రదర్శించ బడింది. తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపరను ఆంధ్ర విశ్వ విద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్యపుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన 'కళ్ళు' నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు.1963లో 'డాక్టర్ చక్రవర్తి' చిత్రానికి స్క్రీన్ ప్లే రాశాడు. మారుతీరావుకు అది మొదటి సినిమా. తొలి ప్రయత్నం లోనే ఉత్తమ కథా రచనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు లభించింది. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నాడు. 1975లో కళ్ళు నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. ఈ నాటకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ అన్ని భారతీయ భాషల్లోకి అనువదించారు. ఇదే నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు సాహిత్యం వారికి పాఠ్యపుస్తకంగా ప్రతిపాదించారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కళారత్న పురస్కారం. బుల్లితెరపై ఈటీవీ నిర్వహిస్తున్న 'ప్రతిధ్వని' కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యాతగా వ్యవహరించి, అన్ని రంగాలకు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశాడు. ఈటీవీ నిర్వహించిన 'మనసున మనసై' అనే కార్యక్రమాన్ని నిర్వహించాడు. జెమిని టీవీ నిర్వహించిన 'ప్రజా వేదిక', మాటీవీ నిర్వహించిన 'వేదిక', దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన 'సినీ సౌరభాలు' మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు. 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ' నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా వ్యవహ రించాడు. జాతీయ చలన చిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశాడు. గొల్లపూడి 80వ ఏట 2019 డిసెంబర్ 12న మరణించారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఆయన. తెలంగాణ కోసం నెహ్రూతో సైతం ఢీకొనడానికి వెనుకాడనని ప్రాంతీయ అభిమాని. పదవీ త్యాగానికి వెన్ను చూపని త్యాగశీలి. చేయాలను కున్నది ఎన్ని అడ్డకుం లెదురైనా చేసిన ధీశాలి. నిజాం వ్యతిరేక పాలనకు వ్యతి రేకంగా పోరాడి జైలుకు కూడా వెళ్ళిన పోరాటయోధుడు. 1950లోనే ఆయన తెలంగాణ వాదం వినిపించారు.

నిజాం పాలన, ఆ తర్వాత మిలిటరీ గవర్నర్ పాలన, వెల్లోడి పాలనలో మహా రాష్ట్రులదే పైచేయి ఉండటాన్ని ఆయన నిరసించారు.దీన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభ కూడా పెట్టారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గులను నిలిపి గెలిపించింది కూడా ఆయనే. ఆయనే కొండా వెంకట రంగారెడ్డి. ఆంధ్రప్రదేశ్ మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా, పలు సంస్థల వ్యవస్థాపక బాధ్యు నిగా ఆయన బహుముఖ సేవలు అందించిన నేతగా చరిత్రలో నిలిచి పోయారు. కొండా వెంకట రంగారెడ్డి (డిసెంబరు 12, 1890 -జూలై 24, 1970) స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకులు. ఆయన పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది. రంగారెడ్డి ప్రస్తుత రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం లోని మొయినాబాదు మండలం, పెద్ద మంగళారం గ్రామంలో 1890, డిసెంబరు 12 న జన్మించారు. 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. రంగారెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గములో కూడా మంత్రి పదవి నిర్వహించారు.

అయన నైజాం శాసనసభలో, హైదరాబాదు రాష్ట్ర శాసనసభలోనూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం వహించారు. 1936లో ఆయన శాసనసభకు ఎన్నిక కావడంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. సభలో 24 శాసనాలను, కొన్ని సవరణలు ప్రవేశ పెట్టారు. అందులో స్త్రీలకు వారసత్వపు హక్కు కలిగజేయడం, వర్ణాంతర వివాహం చేసుకుంటే వారి సంతానం సక్రమ సంతానమని నిరూపణ, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, జాగీర్ల రద్దు, ఉద్యోగాల నియామ కానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటును తన రెండేళ్ల పదవి కాలంలో చేయగలిగారు.కేవీ రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. ఆయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాలుకాలోని పెద్ద మంగళారంలో 1890 డిసెం బరు 12న కొండా చెన్నారెడ్డి, బుచ్చ మ్మ దంపతులకు జన్మించారు. ఉన్నత విద్యను అభ్యసించారు. కేవీ రంగారెడ్డి మనస్సు ఎప్పుడూ అనాధరణకు గురైన స్త్రీల దుర్గతి పైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితి పైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపు మాపాలని అనుకునేవారు. స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాధరణకు గురయ్యేది. అలాగే నిమ్న జాతుల వారు కూడా నిరాధరణకు గురయ్యేవారు. జాగీరు దారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదల పక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు.

రంగారెడ్డి ఆంధ్ర మహాసభ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్లో జరిగిన ఐదవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవాసంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 1943లో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. అంతేకాదు సాహిత్యాభివృద్ధి కోసం1943లో ఆవిర్భ వించిన ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే వారు. శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, శ్రీవేమన భాషా నిలయం స్థాపనకు తోడ్పడ్డారు. హింధీ ప్రచార సభకు, గోలకొండ పత్రికకు, రయ్యత్ పత్రికకు చేయూత నందించారు. నిజాం సంస్థానం భారత్‌లో విలీనం అయిన తర్వాత బూర్గుల మంత్రి వర్గంలో రెవెన్యూ, ఎక్సైజ్, కస్టమ్స్ తదితర శాఖలను నిర్వహించారు. నాటి ముఖ్యమంత్రి బూర్గులను ఏ కారణం లేకుండానే ముఖ్య మంత్రిగా రాజీనామా చేయాలని కోరినపుడు ఆ నిర్ణయాన్ని కేవీ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతే కాకుండా మేం మళ్లీ బూర్గులనే సీఎంగా ఎన్నుకుంటే మీరేం చేస్తారని నిలదీసిన ధీరుడు. 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో హోం శాఖ, రెవెన్యూ శాఖలను నిర్వహించారు. 1960లో నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్లగా ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని దామోదరం సంజీవయ్యను వరించింది. ఆయన కాలంలో రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి ఆయన మేనల్లుడు. ఏనాడు ఏ విషయంలోనూ రాజీపడని మనస్తత్వం కొండాది. సంస్థానంలో మహారాష్ట్రులకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను పెట్టినా, తెలంగాణ ప్రాంతం నుంచే ముఖ్య మంత్రిని ఎంపిక చేయించినా, విశాలాంధ్రకు వ్యతిరేకత వ్యక్తం చేసినా అన్ని సదరు అదరక బెదరక చేసేవారు. చాలా వరకు పేదలకు ఉచితంగా పనులు చేసి పెట్టేవారు. విద్యార్థి దశలో తాను ఎదుర్కొన్న కష్టాలను పేద విద్యార్థులెవరూ ఎదుర్కొన కూడదనే ఉద్దేశంతో రెడ్డి హాస్టల్ కట్టించారు. బాలుర పాఠశాల, ఆంధ్రసరస్వతి, బాలికల పాఠశాల, రెడ్డి బాలికల హాస్టల్, ఆంధ్ర విద్యాలయం మొదలైన వాటిని కట్టించారు. 1970, జూలై 24 న రంగారెడ్డి మరణించారు. ఆయన స్మృత్యర్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు.

## ఈనెల 21న జరిగే 2K రన్ విజయవంతం చేయండి- తారక్ గౌడ్



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్:** తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్‌లో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పేరుతో నిర్వహించనున్న 2కే రన్, మానవహారం కార్యక్రమాల పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యాసమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు లోనై నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. నెక్లెస్ రోడ్ వద్ద నిర్వహించే 2కే రన్ కు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొననున్నారు అని తెలిపారు. 2%ఖ%రన్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మామిడి అశోక్, రాజు, మారుతీ, దినేష్, శరత్, రాము గౌడ్, సతీష్ ఇతరులు పాల్గొన్నారు

## మోహన్ బాబుకు బీపీ ఎక్కువ వుంది

హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రి వైద్యులు మోహన్ బాబు ఆరోగ్యంపై హైల్త్ బులిటేన్ విడుదల చేసారు. చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి,మోహన్ బాబు కు చికిత్స అందిస్తున్న డాక్టర్ జగదీష్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రఘువిర్ కార్డియాలజిస్ట్ సిఎన్.ముర్తి మీడియాతో మాట్లాడారు.

డాక్టర్ గురు ఎన్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం మోహన్ బాబు హస్పటల్ రావడం జరిగింది. బిపి ఎక్కువగా ఉంది. నోప్పులు అధికంగా ఉన్నాయని హస్పటల్ లో చేరారు. మెడనోప్పి, కాళ్లు విపరీతంగా నోప్పులు ఉన్నాయన్నారు. కోన్ని గాయాలు ఉన్నాయి. కంటి కింద వాపుగా ఉంది. ఈ రోజు సిటీ స్కాన్ చేయడం జరుగుతుంది.

## నల్గోండ లో జర్నలిస్టుల నిరసన

నల్గోండ జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఖండించింది. విధి నిర్వహణలో భాగంగా కవరేజీ కోసం వెళ్ళిన వారిపై మోహన్ బాబు పాశవికంగా దాడి చేయడంపై జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. తక్షణమే మోహన్ బాబుని అరెస్టు చేయాలని ఈ సందర్భంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. నిన్న జర్నలిస్టుల పైన దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. స్థానిక రామగిరి చౌరస్తా నుంచి నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ వరకు నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ ర్యాలీ తీశారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

**ఐదు వందల మందికి ఒక సర్వేయర్**
**31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి**
**సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ**
**14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం**
**15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు**
**కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ ,హౌసింగ్.**
**సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ " ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రా రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ%తీ% నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్ లకు మంత్రి సూచించారు.

గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్ధులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్ధులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి.

సామాజిక సర్వే

రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు.ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలుగా 116 సెంటర్లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లాలో 72 వేల993 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్త విజయేందర్ రెడ్డి డిఆర్ఓ హరిప్రియ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠలో పాల్గోన్న మంత్రి పొన్నం

సికింద్రాబాద్ కుమ్మరిగూడ లో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గోన్నారు. అమ్మవారికి పార్టీ వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నం . ఎక్కడైనా దేవాలయాలు ప్రార్ధన మందిరాల పట్ల రాజకీయం మంచిది కాదు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించా. దేవాలయాలను కాపాడుకోవాలి విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు. ప్రజల విశ్వాసం కాపాడేలా మా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

# యనమల టీడీపీకి గుడ్ బై చెప్పనున్నారా

కాకినాడ, డిసెంబర్ 11, సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీలో కంఫర్ట్ గా లేరని అర్థమవుతుంది. ఆయన అవసరమైతే పార్టీని వీడేందుకు కూడా సిద్ధమయినట్లే కనిపిస్తుంది. అందుకే యనమల నేరుగా పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెడుతూ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. యనమల చేసిన పనికి ఆయన సొంత జిల్లాకు చెందిన, టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం అభ్యంతరం తెలిపారంటే.. అది ఆయనకంటూ చేయలేదన్నది సుస్పష్టం. పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతనే రెడ్డి సుబ్రహ్మణ్యం యనమలపై విమర్శలకు దిగారని అనుకోవచ్చు. చంద్రబాబు కూడా యనమల చేసిన పనిని సులువుగా తీసుకోవడం లేదు. దీనిపై సీరియస్ గానే ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలిసింది. అలాగే యనమల కూడా అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. యనమల రామకృష్ణుడు సీనియర్ నేత. చంద్రబాబు తో పాటు పార్టీ లోగుట్టు అంతా తెలిసిన నాయకుడిగా యనమలకు పేరుంది. పైగా బీసీ సామాజికవర్గం కావడంతో పాటు ఎన్టీఆర న ముఖ్యమంత్రి పదవి నుంచి దించినప్పుడు కూడా చంద్రబాబుకు యనమల తన పూర్తి సహకారాన్ని అందించారు. అప్పటి నుంచి అంటే 1995 నుంచి మొన్నటి వరకూ యనమల రామకృష్ణుడు ప్రభ పార్టీలో వెలిగిపోయింది. అధికారంలో ఉంటే మంత్రి, లేకుంటే ఏదో ఒక పదవి ఆయనను వరిస్తూనే ఉంటుంది. అలాంటి యనమలను ఈసారి మాత్రం దూరం పెట్టారు. తొలిసారి యనమల లేని చంద్రబాబు కేబినెట్ ను చూడాల్సి వస్తుంది. బహుశ ఆయన ఊహించి ఉండరు. అప్పటి నుంచి కొంత అసహనంగా, అసంతృప్తితో ఉన్న యనమల తనకు కనీసం రాజ్యసభ స్థానమైనా ఇస్తారని భావించారు. అది కూడా సాధ్యం కాకపోవడంతో ఇక తన కలానికి పదును పెట్టినట్లు కనపడుతుంది. సీనియర్ నేత యనమల రామకృష్ణుడు రాసిన లేఖ తెలుగుదేశం పార్టీ వర్గాల్లోనే కాకుండా ప్రభుత్వ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. యనమల బీసీ కార్డు కూడా ఉపయోగించడం వ్యూహంలో భాగమేనని అంటారు. చంద్రబాబుకు చెందిన సామాజికవర్గానికి చెందిన వారికి కాకినాడ సెజ్ ను కట్టబెట్టారని ఆయన పరోక్షంగా లేఖలో ప్రస్తావించినట్లయింది. కాకినాడ సెజ్ పేరుతొ బీసీల సాగులో వున్న వేలాది ఎకరాల భూములను ప్రభుత్వ లాక్కొని ఒక సామాజికవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేసిందని యనమల ఆరోపించారు. కేవీ రావు అంటే చంద్రబాబుకు చెందిన కమ్మ సామాజికవర్గమే. అంటే బాబూ సామాజికవర్గాన్నే యనమల నేరుగా ప్రశ్నించి ఫైర్ ఓపెన్ చేశారనే అనుకోవాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాకినాడ సెజ్ కోసం భూసేకరణ జరిగింది. కాకినాడ పోర్టును కేవీ రావుకు చంద్రబాబు కట్టబెట్టారంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించిన తర్వాత యనమల లేఖ రాయడంతో ఏదో జరుగుతుందని అనిపిస్తుంది. యనమల రామకృష్ణుడి లేఖను అంత సులువుగా తీయలేం. పార్టీ నేతలే కాదు చంద్రబాబు కూడా అంత సులువుగా తీసుకోరు. కానీ చంద్రబాబు ఏ ఆపరేషన్ చేసినా చేతికిమట్టి అంటకుండా చేస్తారన్న పేరుంది. అందుకే యనమల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. నిజానికి యనమలకు తెలుగుదేశం పార్టీలో మంచి ప్రయారిటీయే ఇచ్చారు. శాసనమండలిలో పార్టీ నేత అవకాశం ఇచ్చారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తుని అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ ను యనమల కుమార్తె దివ్యకు, ఏలూరు ఎంపీ టిక్కెట్ ను యనమల అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. ముగ్గురు మొన్నటి ఎన్నికల్లో విజయంసాధించారు. యనమల ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీపీలో ఏ కుటుంబానికి ఇన్ని టిక్కెట్లు ఇవ్వలేదు. అయినా కూడా యనమల కుటుంబంలో ఎవరికీ మంత్రిపదవి దక్కకపోవడంతో ఆయన ఈ రకమైన వ్యాఖ్యలతో బీసీ కార్డును ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని, చంద్రబాబును ఇరుకున పెట్టేవిధంగా లేఖ రాశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో యనమల రామకృష్ణుడు మరింత ఇబ్బందులు కలగచేస్తారన్న ఆందోళన కూడా తెలుగుదేశం పార్టీలో ఉంది. అయితే దాని నుంచి బయటపడే మార్గాలను కూడా ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వం చూస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీలో యనమల లేఖ కలకలం ఇప్పట్లో మాత్రం ఆగేట్లు లేదు.

# జగ్గయ్యపేటపై వాసిరెడ్డి గురి



విజయవాడ, డిసెంబర్ 11, వైసీపీ నేత వాసిరెడ్డి పద్మ ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో టీడీపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. బహుశ అంతా కుదిరితే ఈ నెలాఖరులోగా ఆమె టీడీలో చేరే అవకాశాలున్నాయి. వాసిరెడ్డి పద్మ చేరికకు అనేకమంది నేతలు అభ్యంతరం చెబుతున్నప్పటికీ ఆమె చేరికకు లైన్ క్లియర్ అయిందంటున్నారు. వాసిరెడ్డి పద్మ మాటకారి. మంచి సబ్జెక్టు ఉన్న నేతగా పేరు. ప్రజారాజ్యం నుంచి ఆమె పార్టీకి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యంలోనూ ఎక్కువ రోజులు ఉండలేదు. తర్వాత ఆమె వైసీపీలో చేరి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ వైఎస్ జగన్ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ పదవి వరకే వాసిరెడ్డిని పరిమితం చేశారు. చివరకు జగన్ జిల్లాల పర్యటనలో కూడా ఆమె ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వాసిరెడ్డి పద్మ అధికారం నుంచి వైసీపీ దిగిపోగానే పార్టీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. వాసిరెడ్డి పద్మకు జనసేనలో ఎంట్రీ లేకపోవడంతో టీడీపీ వైపు ఆమె చూపు పడింది. అయితే వాసిరెడ్డి పద్మ జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన వారు. జగ్గయ్యపేట టిక్కెట్ కోసం గత ఎన్నికల్లో వైసీపీ నుంచి తీవ్రంగానే పోటీ పడ్డారు. కానీ జగన్ మాత్రం టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించారు. అప్పటి నుంచే కొంత అసంతృప్తితో ఉన్న వాసిరెడ్డి పద్మ వైసీపీ అధికారంలోకి వస్తుందేమోనని ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ వెయిట్ చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీకి వాసిరెడ్డి రాజీనామా చేశారు. జగన్ పార్టీపై విమర్శలు చేసి ఆమె బయటకు వచ్చారు జగ్గయ్యపేట నియోజకవర్గం కావడంతో విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేనిచిన్నిని కలిసి ఆయన ద్వారా పార్టీలో చేరాలని భావిస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు కేశినేని చిన్నితో వాసిరెడ్డి పద్మ సమావేశమయ్యారు. కేశినేని చిన్ని కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మాట్లాడి ఓకే చేయించినట్లు చెబుతున్నారు. చంద్రబాబు వద్దకు వెళ్లకపోయినా అంతా పార్టీ వ్యవహారాలు లోకేష్ చూసుకుంటుండటంతో ఇటు నుంచి వాసిరెడ్డి నరుక్కొచ్చారు. లోకేష్ ద్వారా పార్టీలో చేరితే మంచి ప్రాధాన్యత దక్కుతుందని వాసిరెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది. వాసిరెడ్డి చేరికపై కొందరు జిల్లా నేతలతో పాటు మహిళ నేతలు అభ్యంతరం చెప్పినా అది లోకేష్ చేతిలో ఉండటంలో మిన్నకుండిపోయారు. ఇక వాసిరెడ్డి పద్మ లక్ష్యం కూడా ఆమెకు క్లియర్ గానే ఉందని తెలిసింది. ఈ నెలాఖరులోగా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరేందుకు ఆమె సిద్ధమవుతున్నారు. తాను టీడీపీలో చేరబోతున్నానని కూడా వాసిరెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. ఇక తెలుగుదేశం పార్టీ మహిళ రాష్ట్ర అధ్యక్ష పదవికి కోసం ఆమె ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ అధికారంలో ఉండటంతో పాటు ఆ పదవిలో ఉన్న అనిత హోంమంత్రిగా ఉండటంతో తనకు ఆ పదవి దక్కుతుందని వాసిరెడ్డి భావిస్తున్నారు. మహిళ అధ్యక్షురాలిగా ఉంటే ఇప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల తర్వాతనైనా టిక్కెట్ తో పాటు మంచి పదవి లభించే అవకాశముందన్నది ఆమె ఆలోచనగా సన్నిహితులు చెబుతున్నారు. మరి వాసిరెడ్డి వ్యూహం సైకిల్ పార్టీలో ఎంత మేరకు పనిచేస్తుందన్నది చూడాల్సి ఉంది.

# మామిడి పంటకు బీమా అమలు

గుంటూరు, డిసెంబర్ 11, ఏపీ ప్రభుత్వం మామిడి రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. మామిడి పంటకు బీమా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటకు బీమా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బీమా వర్తింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏడు ముఖ్యమైన అంశాలివే

1. 2024-25, 2025-26 సంవత్సరాల్లో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) అమలుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది.
2. ఖరీఫ్ సీజన్‌లో ఏడు పంటలు, రబీ సీజన్‌లో రెండు పంటలను ఈ బీమా కవర్ చేస్తుంది. రబీ సీజన్‌లో మామిడిని అదనపు పంటగా చేర్చడానికి పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మామిడి పంటకు పథకం అమలుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను నిర్దేశించిన విధానం ప్రకారం పూర్తి చేయాలని సూచించింది.
3. 2024-25, 2025-26 సంవత్సరాల్లో రబీలో మామిడి పంటకు బీమా పథకం అమలుకు సంబంధించి పరిపాలనాపరమైన ఆమోదం ఇవ్వాలని అగ్రికల్చర్ డైరెక్టర్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.
4. ఆ అభ్యర్థనను నిశితంగా పరిశీలించిన తరువాత 2024-25, 2025-26 సంవత్సరాల్లో రబీలో మామిడి పంటకు బీమా పథకం అమలుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది.
5. ఈ పథకాన్ని రాష్ట్రంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (4 క్లస్టర్లు-15 జిల్లాలు) అమలు చేస్తుంది.
6. రుణాలు తీసుకునే వారితో పాటు రుణం పొందని రైతులకు స్వచ్ఛందంగా బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
7. బీమా పథకం అమలుకు అవసరమైన చర్యలను డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తీసుకుంటారు.

సగటు ప్రీమియం రేట్లు ఇలా

ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద మామిడి పంటకు ప్రీమియం రేట్లతో పాటు క్లస్టర్ వారీగా బీమా కంపెనీల కేటాయింపు ఇలా ఉంటుంది.

1. క్లస్టర్-1లో అనంతపురం ఒక్క జిల్లానే ఉంది. అక్కడ సగటు ప్రీమియం రేటు 15 శాతం చొప్పున నిర్ణయించారు.
2. క్లస్టర్-2లో ఏడు జిల్లాలు ఉన్నాయి. ఎన్‌టీఆర్, కాకినాడ, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, విజయనగరం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో సగటు ప్రీమియం రేటు 16.77 శాతం చొప్పున నిర్ణయించారు.
3. క్లస్టర్-3లో నాలుగు జిల్లాలు ఉన్నాయి. శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, తిరుపతి, తూర్పు గోదావరి జిల్లాల్లో సగటు ప్రీమియం రేటు 17.74 శాతం చొప్పున నిర్ణయించారు.
4. క్లస్టర్-4లో మూడు జిల్లాలు ఉన్నాయి.

# స్పర్శ దర్శనం పై కీలక నిర్ణయం

కర్నూలు, డిసెంబర్ 11, శ్రీశైలం మల్లన్న స్పర్శదర్శనంపై దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లోనూ స్పర్శదర్శనం కల్పిస్తామని శ్రీశైలం దేవస్థానం ఈవో ప్రకటించారు.

స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తుల రద్దీ సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.శని, ఆది, సోమవారాలతో పాటు, పర్వదినాలు, సెలవు రోజుల్లో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం ఇస్తామని ఈవో స్పష్టం చేశారు. అయితే స్పర్శ దర్శనం కోసం భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శ్రీశైలం మల్లన్న నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిట లాడుతుంటుంది. హైదరాబాద్ కు సమీపంలో ఉండడంతో తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీశైల క్షేత్రానికి వస్తుంటారు. శ్రీశైలం ప్రాజెక్టు, ఘాట్ రోడ్డు అందాలు, రోప్ వే, బోటు ప్రయాణం, సీ ప్లేన్ టూరిజంతో శ్రీశైలంలో టూరిస్టుల సంఖ్య పెరుగుతోంది.శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలంలో నిన్న భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం కావడంతో మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు చేసి, స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే దేవస్థానం అధికారులు అనుమతించారు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీశైలం మల్లికార్జున స్వామి తెలంగాణ గద్వాలకు చెందిన ఓ భక్తుడు బంగారు నామాలను విరాళంగా అందించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అనికేత్ సాయి ఈవో శ్రీనివాసరావుకు 68 గ్రాముల బంగారు నామాలను అందించారు. త్రిపుండ్రాల నామాలను ప్రత్యేక పర్వదినాల్లో స్వామివారికి అలంకరించేందుకు విరాళంగా అందించినట్లు భక్తుడు అనికేత్ తెలిపారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు లడ్డూ ప్రసాదం, పరిమళ విభూది, కుంకుమ, శేష వస్త్రాలను పండితులు అందజేశారు

# 20 పనులకు సీఆర్డీయే ఆమోదం

విజయవాడ. డిసెంబర్ 11, అమరావతి రాజధాని పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాజధానిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్ల వ్యయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ఇచ్చే రుణం నుంచి ఈ పనులు చేపట్టనున్నారు. కూటమి సర్కార్ అమరావతి రాజధానిని తిరిగి పట్టాలెక్కిస్తుంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కాగా...తాజాగా రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పలు పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అమరావతిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.అమరావతి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణం ఇవ్వనున్నాయి. ఈ రుణంతో అమరావతి పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ముందుగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకు పూర్తిగా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జడ్జిలు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల ఇండ్ల నిర్మాణానికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు సచివాలయ టవర్లు, అసెంబ్లీ, ఇతర మౌలిక సదుపాయాలకు కోసం ఈ నిధులు వినియోగించనున్నారు.అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు పెంచడంతో పాటు శాఖమూరు, నీరు కొండవద్ద రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1585 కోట్లు ఖర్చు చేయనున్నారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లతో 1200 అపార్ట్ మెంట్లు నిర్మించనున్నారు. ఇందుకు రూ.984 కోట్లు కేటాయించనున్నారు. అమరావతి పరిధిలోని వరద కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, ఫుట్ పాత్ లు, సైకిల్ ట్రాక్ ల ఏర్పాటుకు నిధులను ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని పరిధిలోని 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయం చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ సీఆర్డీఏ ప్రాజెక్టు బిల్డింగ్ డిజైన్ ఎంపిక కోసం అధికారులు ఓటింగ్ నిర్వహించారు. ఇటీవల ఓటింగ్ గడువు ముగిసింది. ఎక్కువమంది 4వ డిజైన్‌కు మద్దతు తెలిపారు. అయితే ఓటింగ్ విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గడువును అధికారులు పొడిగించారు. మరింత మందిని ప్రజారాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం కోసం.. ఈనెల 14వ తేదీ వరకు ఓటింగ్ గడువు పెంచారు. ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు ఏపీ సీఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. 06 అమరావతిలో నిర్మించ తలపెట్టిన ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ఉంచారు.

# వైవీ, సజ్జల, విజయసాయిలలో వారుసుల టెన్షన్

విజయవాడ, డిసెంబర్ 11, కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వైసీపీ హయాంలోని అక్రమాలు, అవినీతిపై ప్రత్యేక ఫోకస్ పెడుతుంది.. ఆ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్‌రెడ్డి, విజయసాయి రెడ్డి అల్లుడు శరత్ చంద్రరెడ్డిలపై నమోదవుతున్న కేసులు, అవినీతి ఆరోపణలు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.ఆ ముగ్గురి వారుసలు ఎప్పుడూ రాజకీయంగా ఫోకస్ అవ్వలేదు. అయితే తమ వారి అధికారబలంతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ రాజ్య సభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కుమారుడు వైవి విక్రాంత్ రెడ్డి ఏపి హైకోర్టునాశ్రయించారు. డిసెంబర్ రెండో తేదీన మంగళగిరిలో సిఐడి పోలీసులు వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి మీద ఎ1గా కేసు నమోదైంది. తనను బెదిరించి, భయపెట్టి కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాలను బలవంతంగా రాయించుకున్నారని కేవీరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసుపెట్టారు. అదే కేసులో ముందస్తుబెయిల్ కోసం వైవి విక్రాంత్ రెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సీరియస్‌గా ఉండటంతో విక్రాంత్‌కు ఉచ్చు బిగుసుకోవడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుమారుడికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రోజుకో షాకిస్తోంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణను టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో టార్గెట్ చేస్తున్న ప్రభుత్వం.. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని సోషల్ మీడియా పోస్టుల విషయంలో టార్గెట్ చేస్తోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని పలు చోట్ల భార్గవ్ రెడ్డిపై నమోదైన కేసుల్ని క్వాష్ చేయాలని ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు.రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వైసీపీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. అందులో భాగంగా అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా సజ్జల భార్గవ్ రెడ్డిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో ఆయన సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దానిపై విచారణకు నిరాకరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసి షాక్ ఇచ్చింది.ఇక విజయసాయిరెడ్డి అల్లుడి సొంత సోదరుడు శరత్‌చంద్రారెడ్డికి కూడా కేసులు ఉచ్చు బిగుసుకుంటుంది. అరబిందో శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్నారు. ని ఢిల్లీ మద్యం సిండికేట్లకు శరత్ చంద్రారెడ్డి సారథ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించడం కలకలం రేపింది. ఇప్పుడు కాకినాడ పోర్టు, సెజ్ అవినీతిలో కూడా శరత్ చంద్రారెడ్డి హైలెట్ అవుతున్నారు . పోర్టు షేర్లను బలవంతంగా అరబిందోకి కట్ట బెట్టారన్న ఆరోపణలున్నాయి.. దాంతో పీకల్లోతు కూరుకుపోయిన విజయసాయి రెడ్డి తన అల్లుడు అరబిందో శరత్ చంద్రారెడ్డిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మొత్తానికి రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా, తెరవెనుక రాజకీయాల్లో ఫోకస్ అవుతున్న ఈ వారసుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంగా మారింది.

## మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



హైదరాబాద్ మోహన్ బాబు మీడియాపై దాడి చేసిన ఘటనపై బీజేపీ తెలంగాణా ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అయనపై వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. మోహన్ బాబు దగ్గరున్న గన్ ను పోలీసులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

# చిరుద్యోగి నుంచి పెద్దల సభకు... సానా సతీష్ స్టోరీ...

కాకినాడ, డిసెంబర్ 11 టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడిని కలిశారు ఆ పార్టీ అభ్యర్థి సానా సతీష్. పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న తనను పెద్దలసభకు పంపిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టికెట్ ఆశించిన సానా సతీష్‌కు కూటమి సర్దుబాట్లలో భాగంగా చంద్రబాబు నాయుడు ఇవ్వలేకపోయారు. ఇప్పుడు రాజ్యసభకు సానా సతీష్‌ను పంపిస్తున్నారు. దీంతో భావోద్వేగానికి గురయ్యారు సానా సతీష్. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిని అవుతానని, పార్టీ లైన్ ప్రకారం సభలో తన వాయిస్ బలంగా వినిపిస్తానని చెప్పారు. సానా సతీష్‌తో పాటు.. మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులు బీద మస్తాన్‌రావ్, ఆర్.కృష్ణయ్య కూడా చంద్రబాబును కలిశారు.కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సానా సతీష్ రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని భావించిన సతీష్‌కు పొత్తుల లెక్కలు కలిసిరాలేదు. కాకినాడ ఎంపీ సీటు జనసేనకు దక్కడంతో ఆయన కూటమి విజయానికి కృషి చేసి పార్టీ పట్ల కమిట్‌మెంట్ చాటుకున్నారు. సానా సతీష్ ఇప్పుడు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.కాకినాడకు చెందిన సానా సతీష్‌ను రాజ్యసభ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించింది. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా అనూహ్య పరిణామాలతో ఆ స్థానాన్ని పిఠాపురం జనసేన నాయకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు కేటాయించారు. అయినా ఏ మాత్రం నిరాశపడని సతీష్ పార్టీ పట్ల కమిట్‌మెంట్‌తో ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేశారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీచేసేందుకు టీడీపీ సానా సతీష్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. రాజ్యసభకు నామినేషన్ వేసిన సానా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.ఒక సామాన్యుడిగా మొదలైన సానా సతీష్ ప్రస్థానం కృషి, పట్టుదల, అకుంఠిత దీక్షతో రాజ్యసభలో అడుగుపెట్టేలా చేసింది.. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా కాకినాడ వాసులకు సుపరిచితుడైన ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని తమ్మవరంలో 1972 ఆగస్టు 19న జన్మించారు. తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ.. ఆయనకు భార్య నాగజ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్,పాలిటెక్నిక్ డిప్లొమా చదివారు.తండ్రి విద్యుత్తు ఉద్యోగిగా పనిచేస్తూ మరణించడంతో సతీష్ కారుణ్య నియామకం కింద 1994లో అదే శాఖలో ఉద్యోగం పొందారు. అనంతరం బీటెక్ పూర్తిచేశారు. విద్యుత్తు శాఖ సబ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సతీష్ 2005లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత హైదరాబాద్ వెళ్లి వ్యాపారాలపై దృష్టిపెట్టారు. వాన్‌పిక్, మ్యాట్రిక్స్, మహాకల్ప ఇన్‌ఫ్రా తదితర 14 కంపెనీల్లోనూ డైరెక్టర్‌గా పనిచేశారు. స్థిరాస్తి వ్యాపారం, ఫుడ్ అండ్ బెవరే?జ్, సీపోర్టు, పవర్ అండ్ ఎనర్జీ రంగాల్లో రాణించారు.సతీష్‌బాబు చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరించారు. బిజినెస్ రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత వంశీ పసలపూడి కథల పుస్తకాన్ని అచ్చువేయించి సాహిత్య రంగం పట్ల తన అనుభవాన్ని చాటుకున్నారు. సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న ఆయన ఇప్పుడు స్వయం కృషితో ఎదిగి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

సానాకు చానా చరిత్ర

సానా సామాన్యుడు కాదు.. చానా చరిత్ర ఉంది అని ఎందుకు చెప్పాం అంటే ఆయన బ్యాక్ గ్రౌండ్ అలాంటిది మరి.. ఒక సామాన్య ఉద్యోగిగా ఉండి.. కోట్ల రూపాయల సామ్రాజ్యం నిర్మించడం మాత్రమే కాదు.. సీబీఐ, ఈడీ కేసుల్లోనూ ఆయన పేరు మారుమోగింది. ఏకంగా ఇద్దరు సీబీఐ డైరక్టర్ల మధ్య గొడవే రగిల్చింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ ఆయన్ను అరెస్టు చేసింది. 2017లో సంచలనం సృష్టించిన మీట్ ఎక్స్‌పోర్టర్ మెయిన్ ఖురేషీ కేసులో మెయిన్ పాత్రదారి సానా సతీష్. మనీ లాండరింగ్ చేశారని ఆయన్ను అప్పుడు ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పట్లో సతీష్ ఇచ్చిన స్టేట్‌మెంట్ సీబీఐలో కుంపట్లు రాజేసింది. ఏకంగా ఆ సంస్థ స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాపై కేసు నమోదైంది. అప్పటి డైరక్టర్ ఆలోక్ వర్మ పదవి ఊడిపోయింది. ప్రత్యేక డైరక్టర్, చాలా మంది సీనియర్ అధికారులకు స్థానచలనం కలిగింది. మెయిన్ ఖురేషీ కేసులో సతీష్ ను విచారణకు పిలిచి వేధించకుండా ఉండేందుకు అప్పటి స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాకు డబ్బులు ఇచ్చినట్లుగా సతీష్ చెప్పినట్లు ఆరోపణలు వచ్చాయి. దాని ఆధారంగానే రాకేష్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. 2017 అక్టోబర్ , నవంబర్ లో ప్రతీవారం విచారణకు రావలసిందిగా సీబీఐ సమన్లు పంపింది. అయితే భవిష్యత్‌లో విచారణ పేరుతో వేధించకుండా ఉండేందుకు ఐదు కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదురిందని మూడు కోట్లు సీబీఐ అధికారులకు ముడుపుల రూపంలో ఇచ్చారని సతీష్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయం బయటకు వచ్చాక రాకేష్‌పై కేసు నమోదైంది. ఆ తర్వాత ఆయన.. మిగిలిన రెండుకోట్లు డైరక్టర్ అలోక్ వర్మకు ఇస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో డైరక్టర్ ? స్పెషల్ డైరక్టర్ మధ్య యుద్ధమే జరిగింది. ఈ దెబ్బతో ప్రభుత్వం ఇద్దరినీ తొలగించి.. మన్నెం నాగేశ్వరరావును డైరక్టర్‌గా నియమించింది. ఆ కేసు ఇప్పటికీ కొనసాగుతోంది.

పవన్‌తో పోటీ ? అప్పుడు ఓటమి ఇప్పుడు గెలుపు చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్టైనప్పుడు.. తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం కార్యక్రమాల నిర్వహణకు సతీష్ ఆర్థికంగా అండగా నిలబడ్డారని.. ఆ కారణంతో ఆయన ఎన్నికలకు ముందు కాకినాడ లోక్‌సభ టికెట్ కోసం ప్రయత్నించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కాకినాడ టికెట్‌ను పవన్ తన సన్నిహితుడైన ఉదయ్‌కు ఇప్పించే విషయంలో చాలా పట్టుదలగా వ్యవహరించారు. దీంతో సానాకు టికెట్ దక్కలేదు. అప్పుడు పవన్ కారణంగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ఈసారి రాజ్యసభ విషయంలో మళ్లీ పవన్ కల్యాన్‌ను ఫేస్ చేయాల్సి వచ్చింది. . టీడీపీ నుంచి సానా సతీష్, జనసేన నుంచి పవన్ కల్యాన్ సోదరుడు నాగబాబు పోటీకి వచ్చారు. ఈ సారి సానా సతీష్ తన అభ్యర్థిత్వం విషయంలో గట్టిగా నిలబడటంతో ఆయనకు టికెట్ ఇచ్చి.. పవన్ ను శాంతింపజేయడం కోసం చంద్రబాబు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవలసి వచ్చింది.

# విశాఖ డెయిరీలో అవినీతి మరకలు

విశాఖపట్టణం, డిసెంబర్ 11, విశాఖ డెయిరీ చుట్టూ జరుగుతున్న బాగోతాన్ని కూటమి నేతలు ఒక్కొక్కటి బయటపెట్టడం మొదలుపెట్టారు. కంపెనీ చట్టం ప్రకారం డెయిరీ ఛైర్మన్, డైరెక్టర్లు ఇదే తరహా మరో వ్యాపారం చేయకూడదు. ఛైర్మన్ ఆనంద్ మాత్రం హైదరాబాద్‌లో విశాఖ మిల్క్ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ డెయిరీ నిర్వహిస్తున్నారు.నాలుగు దశాబ్దాల చరిత్ర.. ఎందరో కార్మికులకు ఆపన్నహస్తం.. ఎందరో రైతులకు అభయహస్తం విశాఖ డెయిరీ. నాణ్యత, నవ్యత, నమ్మకం ఇవే ఈ సంస్థకు పెట్టుబడులు. అలాంటి చరిత్ర కలిగిన విశాఖ డెయిరీ వెనుక అవినీతి నురగలు దాగి ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా అవకతవకలు.. ఏ రికార్డ్ తెరిచినా.. తప్పుల తడక అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్వచ్ఛమైన పాల మాటున జరిగే అవినీతి బాగోతాన్ని బయటపెట్టేందుకు సర్కార్ సన్నద్ధమైంది.ఉమ్మడి విశాఖ జిల్లాలో దివంగత ఆడారి తులసీదాస్ 1986 ఆగస్టు 29న ఓ మామూలు పాల డెయిరీని స్థాపించారు. రైతుల చెమటచుక్కలు.. ఆయన తెలివి తేటలు ఆ సంస్థను భారీ సంస్థగా తీర్చిదిద్దాయి. ఆడారి తులసీదాస్ ఏకధాటిగా 37 ఏళ్ళ పాటు విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఉండి పాడి రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేశారు. ఆయన టీడీపీకి బలమైన మద్దతుదారుడిగా ఉండేవారు. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూనే టీడీపీని విశాఖ జిల్లాలో బలోపేతం చేస్తూ వచ్చారు.తులసీదాస్ అనంతరం ఆయన కుమారుడు ఆడారి ఆనంద్ కుమార్ డెయిరీ చైర్మన్ అయ్యారు. ఈయన మాత్రం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు.. 2019లో టీడీపీ తరఫున అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వైసీపీ కండువా కప్పుకొని.. 2024లో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఐనా ఓటమి తప్పలేదు. ఆనంద్‌కుమార్ మళ్లీ టీడీపీలోకి తిరిగి వస్తారని ప్రచారం సాగుతున్న వేళ విశాఖ డెయిరీలో అవినీతి ప్రకంపనలు మొదలయ్యాయి. విశాఖ డెయిరీకి చెందిన రంగంపేట నుంచి రోజూ 15 వేల లీటర్ల పాలు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రైతుల కోసం ఏర్పాటు చేసిన డెయిరీ ఆసుపత్రిని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి లీజుకిచ్చేశారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన ఆడారి ఆనంద్ తన రాజకీయ కార్యక్రమాలతోపాటు, ఆ పార్టీ సిద్ధం సభలకు కూడా డెయిరీ నిధులను వాడారన్న అభియోగాలున్నాయి.ఇవే కాకుండా డెయిరీ ఉద్యోగులకు ఇళ్లు కట్టిస్తామని మరో మోసానికి తెరలేపారని కూటమి నేతలు అంటున్నారు. ఒక్కో ఉద్యోగి నుంచి నుంచి 86 వేలు వసూలు చేసి, వాటితో నరవ వద్ద 3 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అందులో 90 సెంట్ల భూమిని ఆడారి కుటుంబసభ్యులు ఉచితంగా రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. మిగిలిన భూమిని ఓ వైసీపీ నేతకు డెవలప్‌మెంట్ పేరుతో అప్పగించి.. అందులో కొన్ని ప్లాట్లను ఆడారి బంధుగణానికి కట్టబెట్టారనే ప్రచారం కూడా ఉంది.పాడిరైతుల శిక్షణ, ఇతర అవసరాల కోసం భూములు కేటాయించింది ప్రభుత్వం. 2006లో విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి మార్చుకున్నారు. ఇలా మారిన తర్వాత ఆ భూములను వెనక్కి ఇచ్చేయాలి. విశాఖ నగరంతో పాటు నర్సీపట్నం, అరకు, పాడేరు, చింతపల్లిలో 34 ఎకరాలకు పైగా భూములు ఇంకా డెయిరీ చేతిలోనే ఉన్నాయి. చినగదిలి సర్వే నెంబరు 13, 21, 26లో కేటాయించిన 20 ఎకరాల్లో 7.95 ఎకరాల స్థలం మిగిలి ఉంది. ఇందులో భవన నిర్మాణాలు కూడా చేపట్టారు. బహిరంగ మార్కెట్‌లో 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, వ్యాపారం చేస్తున్నారంటూ ఇటీవల జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ప్రభుత్వానికి లేఖ రాయడంతో భీమిలి ఆర్డీవో విచారణ చేపట్టారు.లక్షల మంది పాడి రైతుల కాయకష్టంతో నిర్మించిన డెయిరీలో రూ.కోట్లు పక్కదారి పట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. 2వేల కోట్ల టర్నోవర్‌తో ఉన్న డెయిరీ ఇప్పుడు అప్పులు తీసుకునే పరిస్థితికి దిగజారింది. విశాఖ డెయిరీ పాలనురగకు రాజకీయ రంగులు అంటుకోవడంతో డెయిరీ లక్ష్యాలు మారిపోయాయి. సహకార రంగంలో ఉండే విశాఖ డెయిరీ కంపెనీ చట్టంలోకి మారిన తర్వాత పాడి రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఆవు పాల ధరను లీటర్‌కు 3 రూపాయాల వరకు తగ్గించడంతో రైతులు ఆందోళనబాట పట్టారు. ఇటు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదంటూ ఉద్యోగులు సైతం గళం విప్పుతున్నారు.విశాఖ డెయిరీ అవినీతి నీడలు.. అసెంబ్లీ వేదికగా చర్చకు వచ్చాయి. అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఏపీ అసెంబ్లీ.. సభా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చైర్మన్‌గా, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, దాట్ల సుబ్బరాజును సభ్యులుగా నియమించింది.

విచారణకు ఈ సంఘానికి పూర్తిస్థాయి అధికారాలు అప్పగించింది. అవసరమైతే నిపుణులను నియమించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.

స్థానిక ఎమ్మెల్సీని కమిటీలో సభ్యుడిగా తీసుకోవాలంటూ వైసీపీ డిమాండ్ చేస్తోంది. మొత్తానికి నిజాల్ని నిగ్గుతేల్చేందుకు ఈ సభా సంఘం రంగంలోకి దిగింది. విశాఖ డెయిరీ హౌస్ కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో డెయిరీని పరిశీలించారు. హౌస్ కమిటీ వచ్చిన వేళ చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో అనుమానాలు బలపడుతున్నాయి.

పూర్తిగా అధ్యయనం చేసి అసెంబ్లీకి నివేదిక ఇస్తామని హౌస్ కమిటీ చెబుతోంది.

మరి ఈ హౌస్ కమిటీ విచారణలో నిగ్గు తేలే నిజాలేంటి..? బయటపడే మోసాలేంటి..? వేచి చూడాల్సిందే.

# మళ్లీ మొదటికొచ్చిన సిరియా కథ

సిరియా చరిత్ర చక్రంలా తిరుగుతోంది. రెబల్స్ మళ్లీ రాజ్యం ఏలే పరిస్థితి వచ్చింది. ఇటీవల, సిరియాలో రేగిన కలవరం తర్వాత తాజాగా ఆ దేశం మళ్లీ రెబల్స్ చేతికి వచ్చేసింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో ఉగ్ర గ్రూపు మరోసారి జెండా పాతింది. పన్నెండేళ్ల అంతర్యుద్ధం ముగిసిందని అనుకునేలోపై రెబల్స్ రాజ్యం మళ్లీ మొదలయ్యింది. ఇప్పటి వరకూ ఎలాగోలా నెట్టుకొచ్చిన సిరియా అధ్యక్షుడు అసద్.. చివరికి రష్యా పారిపోయి తలదాచుకోవాల్సి వచ్చింది.ప్రపంచంలో అత్యంత క్రూరమైన, సుదీర్ఘమైన, పాపులరిటీకి దూరంగా ఉన్న యుద్ధం సిరియా అంతర్యుద్ధం. దశాబ్దాలుగా అక్కడి ప్రజలు పీల్చిన గాలిలో రక్తం వాసనే ఎక్కువ. చిరిగిన విస్తరిలో భోజనం చేస్తూ బతికిన జీవితాలు అవి. పూర్తిగా తూట్లు పడిన దేహంలో ఉన్న ఆత్మల్లా అక్కడి ప్రజలు జీవించారు. అరవై ఏళ్ల పాటు ఒకే పాలన కింద ఉన్న దేశాన్ని తీవ్రవాదులు తుక్కు తుక్కు చేశారు. 2011లో ప్రారంభమైన సిరియన్ అంతర్యుద్ధం లక్షలాది మంది జీవితాలను నాశనం చేసింది. దేశం లోపల నుండి, బయట నుండి పనిచేసిన శక్తులు ఆ దేశాన్ని కనీసం ఆరు 'స్వతంత్ర' ప్రాంతాలుగా విభజించారు. ఇది ప్రపంచం దాదాపు మరచిపోయిన యుద్ధం.ఇప్పుడు చక్రం మళ్లీ మొదటికొచ్చింది. 12 సంవత్సరాల కిరాతక యుద్ధం తర్వాత మరోసారి రెబల్స్ రాజ్యం దక్కించుకున్నారు.

నవంబర్ 30న చేసిన మెరుపు దాడిలో తిరుగుబాటుదారులు అలెప్పోను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డిసెంబరు 8న హయాత్ తహ్రీర్ అల్– షమ్ తిరుగుబాటుదారులు అకస్మాత్తుగా చేసిన దాడితో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నీ వారి స్వాధీనంలోకి వచ్చాయి. కేవలం 10 రోజుల్లో రాజధాని నగరం డమాస్కస్‌లోకి ప్రవేశించిన రెబల్స్ ప్రెసిడెంట్ ప్యాలెస్‌లో జెండా పాతారు1963 తిరుగుబాటులో సిరియాలో అధికారంలోకి వచ్చిన అరబ్ సోషలిస్ట్ గ్రూప్ అయిన బాత్ పార్టీ ఇప్పుడు కుప్పకూలిపోయింది. 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలను ముగిసింది. సిరియాలో రష్యా, ఇరాన్‌ల ప్రభావాన్ని రెబల్స్ గ్రూపులు భారీ దెబ్బ కొట్టాయి. దశాబ్దాల సంఘర్షణలో క్లిష్టమైన సమయాల్లో అస్సాద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన మిత్రదేశాలకు పెద్ద షాక్ ఇచ్చాయి. ఎలాంటి సైనిక చర్యలు లేకుండానే రెబల్ శక్తులు రాజధానిలోకి ప్రవేశించాయి. కార్లలో, కాలినడకన వేలాది మంది ప్రజలు డమాస్కస్ సెంటర్లో చేరి, 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలన నుండి స్వేచ్ఛ వచ్చిందంటూ నినాదాలు చేశారు.బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగినట్లు అల్–రౌదా ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లోపల ప్రజలు వీరంగం సృష్టించారు. సిరియా ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిన డమాస్కస్ శివార్లలోని పెద్ద జైలు నుండి ఖైదీలను విడుదల చేశారు. ఇన్నాళ్లుగా అస్సాద్‌కు కీలక మద్దతుగా ఉన్న హిజ్బుల్లా, తన బలగాలన్నింటినీ ఉపసంహరించుకుంది. అస్సాద్ పాలన ముగిసినట్లు సిరియా ఆర్మీ కమాండ్ డిసెంబర్ 8న అధికారులకు తెలియజేసింది. అయితే, హమా, హోమ్స్, దేరా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సిరియా సైన్యం ప్రకటించింది. కొన్ని రోజులుగా కనిపిస్తున్న ఉద్రిక్త పరిస్థితులపై బహిరంగంగా మాట్లాడని అస్సాద్, అదే డిసెంబర్ 8న డమాస్కస్ నుండి ఎటో వెళ్లిపోయినట్లు సిరియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. అప్పటికింకా.. రెబల్స్ రాజధానిలోకి ప్రవేశించలేదు. సైన్యం మోహరించే సంకేతం కూడా లేదు. కానీ, అస్సాద్ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. రష్యాలో తలదాచుకున్నాడని అంతా చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు అస్సాద్, ఆయన భార్య అస్మా, పిల్లల ఆచూకి మాత్రం తెలియలేదు.అయితే, శాంతియుతంగా అధికారాన్ని అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడంతో అస్సాద్ పదవీ విరమణ చేసి దేశం విడిచి వెళ్లినట్లు రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది. ప్రస్తుతం, పూర్తి కార్యనిర్వాహక అధికారాలు రెబల్ గ్రూప్, హయాత్ తహ్రీర్ అల్– షమ్ చేతికి వచ్చేసాయి. ఈ అనూహ్య పరిణామాన్ని సిరియన్లు సంతోషంగా స్వాగతించారంటూ? సిరియా ప్రధాన మంత్రి మహ్మద్ ఘాజీ అల్–జలాలీ ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఇస్లామిక్ స్టేట్ విజయంగా హయాత్ తహ్రీర్ అల్– షమ్ కమాండర్ అబూ మొహమ్మద్ అల్–గోలానీ పేర్కొన్నారుఇది, సిరియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నాల్లో చెప్పుకోదగ్గ పరిణామం అనుకోవాలి. అయితే, ఈ మార్పు గురించి చర్చించడానికి సిరియా ప్రధాని.. రెబల్స్ కమాండర్ అల్–గోలానీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, తుర్కియే-మద్దతుగల సిరియన్ దళాలు ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ ప్రాంతంలో దాదాపు 80% ఆధీనంలోకి తీసుకున్నాయి. అక్కడ కుర్దిష్ దళాలపై విజయానికి దగ్గరగా ఉన్నాయని టర్కీ భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో.. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ డిసెంబర్ 7న దోహాలో సిరియా కోసం ఐ.ఔ. రాయబారి గీర్ పెడెర్సన్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.సిరియాలో పరిస్థితిని స్థిరీకరించడానికి అవసరమైన చర్యల గురించి చర్చించినట్లు సమాచారం. అయితే, తాజాగా సెర్గీ లావ్‌రోవ్ మాట్లాడుతూ సిరియాను ఆక్రమించిన హయాత్ తహ్రీర్ అల్– షమ్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి రెజల్యూషన్ 2020–2024 ప్రకారం, రెబల్స్ కట్టుబడి ఉండాలనీ.. దాన్ని అతిక్రమించడం అనర్థానికి దారి తీస్తుందనీ.. సిరియన్ ఆర్మీకి సైనికపరంగా రష్యా అండగా ఉంటుందని వెల్లడించారు.ఇక, హయాత్ తహ్రీర్ అల్– షమ్, సిరియాను తన సొంతం చేసుకున్నప్పటికీ.. ఇది సిరియాలో మరో భయంకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితుల లేకపోలేదు. ఇప్పుడు, సిరియన్లు పూర్తి స్థాయి అంతర్యుద్ధాన్ని ఒంటరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇందులో రష్యా కొన్ని పరిస్థితులలో సిరియన్ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అస్సాద్ మిత్రదేశమైన రష్యా, అసద్‌కు సహాయం చేయడానికి సిరియా అంతర్యుద్ధంలో 2015లో జోక్యం చేసుకుంది. అయితే, మూడేళ్లుగా రష్యా సైనిక వనరులు ఎక్కువగా ఉక్రెయిన్‌లో ఉండటంతో, ఈసారి సిరియాలో పరిస్థితిని ప్రభావితం చేసే సామర్థ్యం చాలా పరిమితంగా కనిపిస్తోంది.

కానీ, ప్రస్తుతం సిరియాలో రెండు మిలటరీ ఫెసిలిటీస్‌ని నిర్వహిస్తున్న రష్యా సమయం చూసి, స్పందించే అవకాశం లేకపోలేదు.

# యువకుడిని చితక్కొట్టిన అక్వా రైతులు

అమలాపురం ఉప్పలగుప్తం మరలం సన్నవిల్లి గ్రామంలో దారుణం జరిగింది. ఒక యువకుడిని స్తంభానికి కట్టి ఆక్వా రైతులు చితక్కోట్టారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లికి చెందిన చిక్కం వీర దుర్గాప్రసాద్ గత కొంతకాలంగా అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలపై న్యాయ పోరాటం చేస్తున్నాడు. గ్రామంలో ఆక్వా చెరువుల తవ్వకాల పర్యావరణ తోపాటు నీట కాలుష్యం అవుతుందని కోర్టుకు వెళ్లాడు. దాంతో కోర్టు చెరువులను నిలిపివేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ చెరువుల తవ్వే ప్రయత్నం ఆక్వా రైతులు చేసారు. వీర దుర్గాప్రసాద్ అధికారులను ఆశ్రయించాడు. అధికారులు ఫోటోలు పంపమనడంతో చెరువుల దగ్గరకు వెళ్ళిన వీర దుర్గాప్రసాద్ ను స్తంభానికి కట్టి ఆక్వా రైతులు చెతక్కొట్టారు. బాధితుడు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# కుప్పంలో నకిలీ డికేటీ పట్టాల స్కాం

## పోలీసుల అదుపులో నిందితుడు

చిత్తూరు సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో నకిలీ డికేటి పట్టాలు స్కాం బయటపడింది. భారీ ఎత్తున నకిలీ డికేటి పట్టాలు జారీ చేసిన నిందితుడిని అధికారులు గుర్తించారు. గత పదేళ్లుగా భారీ ఎత్తున ఇష్టారాజ్యంగా నకిలీ డికేటి పట్టాలు కంప్యూటర్ ఆపరేటర్ జారీ చేసాడు. గుడిపల్లి తహశీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన జగదీష్ గా గుర్తించారు. గుడిపల్లి తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదుతో వచ్చిన నకిలీ డి.కేటి పట్టాలు స్కాం వెలుగులోకి వచ్చింది. కుప్పంలో నకిలీ డికేటి పట్టాలను సృష్టించిన నిందితుడు జగదీష్ ను పోలీసులు అరెస్టు చేసారు. గుడిపల్లి మండలంలో రైతులకు నకిలీ డీ – పట్టాలను జారీ చేస్తూ భారీగా సంపాదించాడు. 8 జీరాక్స్ ఖాళీ డి– పట్టాలు, 2 నకిలి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టాలను రైతులు నిజమైన పట్టాలుగా నమ్మి, కోర్టు కేసుల్లో కూడా దాఖలు చేసినట్లు గుర్తించారు. ఎవరైనా నకిలీ డి –పట్టాలను రైతులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు.

# లోన్ కోసం 40 వేల రూపాయిల చికెన్ లంచం

రాయ్ పూర్, డిసెంబర్ 11 (న్యూస్ పల్స్) ఓ బ్యాంక్ మేనేజర్‌కు నాటు కోడి కూర అంటే మహా ఇష్టం. లోన్ ఇస్తానని నమ్మించి ఏకంగా రూ.39 వేల విలువ చేసే నాటు కోళ్లు తినేశాడు. ఆకలితో ఉన్న బకాసురుడి మాదిరి కోళ్లను నమిలేసిన ఆ బ్యాంకు మేనేజర్‌ని తీరా లోన్ గురించి అడగ్గా ప్లేట్ తిప్పేశాడు. దీంతో బాధితుడు లబోదిబోమంటూ నేరుగా పోలీసుల వద్దకు వెళ్లి అసలు విషయం చెప్పడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్ జిల్లాలోని మస్తూరి పట్టణంలోరైతు రూపచంద్ మన్హర్‌కు కోళ్ల ఫారమ్ ఉంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలని భావించిన రైతు స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను కలిసి, రూ.12 లక్షల లోన్ అడిగాడు. లోన్ ఇస్తానని చెప్పిన మేనేజర్ తనకు నాటు కోడి కూర అంటే ఇష్టమని, తనకు నాటు కోడి తెచ్చివ్వాలని కోరాడు. లోన్ వస్తదన్న ఆశతో మన్హర్ బ్యాంకు మేనేజర్‌కి రోజూ నాటు కోడి మాంసం తెచ్చివ్వసాగాడు. అలా మొత్తం రూ.39 వేల విలువ చేసే నాటుకోళ్లు మేనేజర్ తినేశాడు. పైగా లోన్ కోసం 10 శాతం కమిషన్ కూడా చెల్లించాడు. లోన్ కావాలంటే ప్రతి శనివారం నాటు కోడి మాంసం కావాలని అడగటం, మరో చోట కోడిని కొని తీసుకురావడం రైతుకు దినచర్యగా మారిపోయింది.అయినా బ్యాంకు మేనేజర్ లోన్ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుండటంతో బ్యాంకు మేనేజర్ తనకు లోన్ ఇవ్వదల్చుకోలేదని భావించి, తనను మోసం చేశాడని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై చర్యలు తీసుకోకపోతే తాను ఎస్‌బీఐ బ్రాంచ్ ముందే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. మేనేజర్‌కు ఇచ్చిన కోళ్ల తాలూకు బిల్లులు కూడా పోలీసులకు చూపాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# 2024 లో గూగుల్ టాప్ 10 సెర్చ్...

హైదరాబాద్, డిసెంబర్ 11,రోజూ గూగుల్‌లో ఏదో ఒక విషయం గురించి సెర్చ్ చేస్తూనే ఉంటాం. కేవలం మనమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక విషయం గురించి అందరూ సెర్చ్ చేస్తూనే ఉంటారు. పొరపాటున మనకి ఏదైనా సందేహం వస్తే చాలు.. ఒక్క క్షణం ఆలోచించకుండా గూగుల్‌నే అడుగుతాం. కనీసం పక్కన ఎవరు ఉన్నా కూడా వారిని అడగం. ఎందుకంటే గూగుల్ అయితే అసలు తప్పు చెప్పకుండా కరెక్ట్ చెబుతాదని భావిస్తారు. అయితే గూగుల్ ప్రతీ ఏడాది ఎక్కువగా ఏ విషయాలు సెర్చ్ చేశారో విడుదల చేస్తుంది. ఈ ఏడాది మరో 26 రోజుల్లో పూర్తి కావస్తుంది. ఈ క్రమంలో 2024లో ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో ఏ విషయాలు గురించి సెర్చ్ చేశారో.. ఆ లిస్ట్‌ను విడుదల చేసింది. మరి ఆ లిస్ట్ ఏంటో తెలియాలంటే ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి.

ఇండియన్ ప్రీమియర్ లీగ్

ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ గురించి సెర్చ్ చేశారు. ప్రతీ ఏడాది జరిగే ఐపీఎల్ మీద ఆసక్తితో ఇవే సెర్చ్ చేశారట. ఐపీఎల్ అన్ని టీమ్‌ల వివరాలు, ప్లేయర్స్, వేలంలో ఎంతకీ పలికారు, ఏ ఫ్రాంఛైజీకి ఎవరు కెప్టెన్ అనే విషయాల గురించి గూగుల్‌లో సెర్చ్ చేశారట.

టీ20 వరల్డ్ కప్

ఇండియన్స్ ఐపీఎల్ తర్వాత ఎక్కువగా గూగుల్‌లో టీ20 వరల్డ్ కప్ గురించి సెర్చ్ చేశారట. వరల్డ్ కప్ గురించి పూర్తి వివరాలు, మ్యాచ్, స్కోర్ వివరాలు అనేక విషయాల గురించి ఇండియన్స్ సెర్చ్ చేశారట.

భారతీయ జనతా పార్టీ

ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేసిన దానిలో భారతీయ జనతా పార్టీ మూడవ స్థానంలో నిలిచిది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు ఫలితాలు, బీజేపీ పార్టీ విధి విధానాలు, వాటి ప్రకటనల గురించి ఎక్కువగా సెర్చ్ చేశారట.

ఈ ఏడాది ఎన్నికల ఫలితాలు

ఎన్నికలు ఈ ఏడాది జరగడంతో వాటి రిజల్ట్స్, ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారనే విషయాలపై ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేశారట.ఒలింపిక్స్ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేసిన వాటిలో ఐదవ స్థానంలో ఒలింపిక్స్ ఉంది. భారతీయ అథ్లెట్‌లు అయిన వినేష్ ఫోగట్, నీరజ్ చోప్రా వంటి వారి గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేశారట.టెంపరేచర్ఈ ఏడాది ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేసిన వాటిలో టెంపరేచర్ ఆరవ స్థానంలో ఉంది. దేశంలో ఉష్ణోగ్రతల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి సెర్చ్ చేశారు.

రతన్ టాటాపారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. అతని గురించి తెలుసుకోవాలని చాలా మంది గూగుల్‌లో సెర్చ్ చేశారు. టాటా వ్యాపారాలు, అతను చేసిన మంచి పనులు, అన్ని విషయాల గురించి సెర్చ్ చేశారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ గురించి ఈ ఏడాది చాలామంది గూగుల్‌లో సెర్చ్ చేశారు. గూగుల్ సెర్చ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విధానాలు , పార్టీ వ్యూహాలు, నాయకత్వం గురించి ఎక్కువ మంది గూగుల్లో సెర్చ్ చేశారు.ప్రో కబడ్డీగూగుల్ సెర్చ్‌లో ప్రో కబడ్డీ తొమ్మిద స్థానంలో నిలిచింది. ప్రో కబడ్డీ లీగ్స్ గురించి తెలుసుకోవాలని గూగుల్ సెర్చ్ చేశారు.ఇండియన్ సూపర్ లీగ్ఇండియన్ సూపర్ లీగ్ గూగుల్ సెర్చ్‌లో పదో స్థానాన్ని సంపాదించుకుంది.

# చైర్మన్ పై అవిశ్వాసం

# ఆ మూడు పార్టీల వైఖరేంటీ...

న్యూఢిల్లీ, డిసెంబర్ 11, (న్యూస్ పల్స్) పార్లమెంట్‌లో అదానీ –సోరోస్ వ్యవహారంపై అధికార, విపక్షాల మధ్య రచ్చ కొనసాగుతోంది.పార్లమెంట్ చరిత్రలో తొలిసారి రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ఇవ్వడం సంచలనంగా మారింది.. రాజ్యసభలో తమకు మాట్లాడడానికి ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి ఆరోపించింది.. ఈ నేపథ్యంలో రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌పై రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఎంతో బాధతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు. అవిశ్వాస తీర్మానంపై 70 మంది విపక్ష ఎంపీలు సంతకాలు పెట్టారుఅవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్, ఆప్ , ఎస్పీ, టీఎంసీ ఎంపీలు సంతకాలు పెట్టారని జైరాం రమేష్ చెప్పారు. సభలో విపక్షాలకు ఇప్పటికైనా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండి సభ్యులతో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు వల్లే అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చామని వివరించారు.అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ పేర్కొన్నారు. రాజ్యసభలో వైసీపీ 8, బీజేడీ 7 , బీఆర్ఎస్‌కు 4 మంది ఎంపీల బలం ఉంది. ఈ మూడు పార్టీలు ఏ కూటమిలో కూడా లేవు.. దీంతో అవిశ్వాస తీర్మానంపై మూడు పార్టీల వైఖరి ఉత్కంఠ రేపుతోంది.రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. రాజ్యసభలో బీజేపీకే మెజారిటీ ఉంది. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే రాజ్యసభలో 50 శాతం ఎంపీల ఆమోదంతో పాటు లోక్‌సభ కూడా 50 శాతం ఎంపీలు ఆమోదించాలి.అధికార ఎన్డీఏతో పోలిస్తే ఇండియా కూటమికి పార్లమెంట్ ఉభయసభల్లోనూ మెజారిటీ లేదు.. దీంతో ఈ తీర్మానం నెగ్గే అవకాశం లేదని తెలుస్తోంది. ఇంకో విషయం ఏంటంటే.. రాజ్యాంగం అలాగే.. ప్రొసీజర్ ప్రకారం అవిశ్వాస తీర్మానం ముందు రాజ్యసభలో ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందే నోటీసు ఇవ్వాలి.. అయితే ఈ పార్లమెంట్ సెషన్ డిసెంబర్ 20తో ముగుస్తుండడంతో తీర్మానం అసలు సభలోకి వచ్చే అవకాశమే లేదని సమాచారం..పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అసహనం వ్యక్తంచేశారు. మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలని.. సభా గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదన్నారు.. ప్రతిపక్ష నేత, సభ్యులు హుందాగా నడుచుకోవాలంటూ.. ఇండి కూటమి తీరుపై అసహనం వ్యక్తంచేశారు.

## మంచు మనోజ్ విషయంలో మొదటి నుంచి వివక్షే...

హైదరాబాద్, డిసెంబర్ 11, మంచు మనోజ్ ను ఉద్దేశించి మోహన్ బాబు రిలీజ్ చేసిన ఆడియోను పరిశీలిస్తే.. అసలు తప్పు మోహన్ బాబు వైపే కనిపిస్తోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ను గారాబంగా పెంచానని.. చదువు కోసం చాలా ఖర్చు పెట్టానని చెప్పుకొచ్చారు.ఆస్తులు ఇచ్చేది లేదని కూడా చెప్పేశారు. అయితే మనోజ్ కెరీర్ పరిశీలిస్తే.. మొదటి నుంచి విష్ణుకే మోహన్ బాబు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. భారీ బడ్జెట్ సినిమాలు తీశారు. కానీ మనోజ్ ను నిలబెట్టేందుకు సో సో ప్రయత్నాలు చేశారని అనుకోవచ్చు. మంచు విష్ణును హీరోగా ఆరంగేట్రం చేయించేందుకు మోహన్ బాబు డబ్బులు ధారళంగా ఖర్చు పెట్టారు. విష్ణు పేరుతో తీసిన మొదటి సినిమాకు బడ్జెట్ 30 కోట్ల వరకూ పెట్టారని చెబుతారు. తర్వాత విష్ణు హీరోగా ఎన్నో సినిమాలు తీశారు కానీ ఒక్క హిట్ కూడా లేదు. కానీ మనోజ్ విషయంలో మోహన్ బాబు అంత శ్రద్ధ చూపించలేదు. ఓ రీమేక్ సినిమాతో ఆయన కెరీర్ ప్రారంభించారు. మధ్యలో తండ్రి పట్టించుకోక పోవడంతో సొంతంగా మిత్రులతో కొన్ని ప్రయోగాత్మక సినిమాలు తీశారు. నేను మీకు తెలుసా.. తో పాటు క్రిష్ తీసిన వేదం సినిమాలోనూ మంచి పాత్ర పోషించారు. అయితే గాడిన పడాల్సిన ఆయన కెరీర్ కుటుంబం నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిపోయింది. ఈ కోపం ఆయనలో ఉందని చెబుతున్నారు.మనోజ్ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయం ప్రకారం చూసినా .. విష్ణుపైనే కుటుంబ వనరులన్నీ ఖర్చు పెడుతున్నారు కానీ తనకు కనీస సహకారం ఇవ్వలేదన్న అసంతృప్తి ఆయనలో కనిపించింది. అందులో నిజం ఉండి ఉండవచ్చు. ఆస్తులు కూడా మోహన్ బాబు సమానంగా పంచి ఇవ్వలేదని ఆయన మాటల్ని బట్టి అర్థమవుతుంది. ఆస్తి తన స్వార్జితం అని తన ఇష్టం వచ్చినట్లుగా పంచుతానని చెప్పేశారు. దాంతో మనోజ్ తనపై వివక్ష చూపిస్తున్నారన్న అభిప్రాయానికి బలం వచ్చినట్లయింది. సంతానంలో ఆస్తుల విషయంలో వివక్ష చూపిస్తే.. ఇలాంటి పరిస్థితులే వచ్చాయి. మోహన్ బాబు ఆ విషయాన్ని గుర్తించలేకపోయారు.మనోజ్ మొదటి నుంచి భూమా మౌనికతో ప్రేమలో ఉన్నారు. కానీ మోహన్ బాబు మనోజ్ పెళ్లి విషయంలో బలవంతంగా వేరే అమ్మాయితో ముడి పెట్టేశారని చెబుతారు. తర్వాత వారి మధ్య సరిపడలేదు. డైవోర్స్ అయిన తర్వాత భూమా మౌనికను పెళ్లి చేసుకునేందుకు మోహన్ బాబు అంగీకరించలేదు. మంచు లక్ష్మి పెద్దరికం తీసుకుని పెళ్లి చేయించారు. ఇలా వ్యక్తిగత జీవితంలోనూ సపోర్టు చేయలేదన్న అసంతృప్తి మనోజ్ లో ఉందని.. దీని కనిపెట్టి .. దానికి తగ్గట్లుగా వ్యవహరించడంలో మోహన్ బాబు విఫలమయ్యారని అందుకే కుటుంబం రోడ్డున పడిందన్న వాదన వినిపిస్తోంది.

## అందుబాటులోకి రానున్న 3 స్కై వాక్స్

హైదరాబాద్, డిసెంబర్ 11,ప్రభుత్వం హైదరాబాద్ సిటీపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనపై రేవంత్ సర్కారు పట్టుదలగా పనిచేస్తోంది. రోడ్లు, అండర్ పాస్‌లు, స్కైవాక్‌లు నిర్మిస్తున్నారు. తాజాగా నగరంలో మరో 3 స్కైవాక్‌లు నిర్మించాలని అధికారులు ప్లాన్ చేశారు. ఉప్పల్‌లో నిర్మించింది ఉపయోగకరంగా ఉంది.తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం వరం అనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. హైదరాబాద్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు నిర్మించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ పనులను కొనసాగిస్తోంది. దీంతో హైదరాబాద్ అభివృద్ధి పరుగులు పెడుతోంది.తాజాగా.. హైదరాబాద్ నగరంలో మరో మూడు కొత్త స్కైవాక్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటికి అనుమతి రాగానే పనులు మొదలుపెట్టనున్నారు. అల్విన్‌కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్ల కొత్తగా స్కై వాక్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిపాలన అనుమతులు రాగానే ఇక్కడ స్కైవాక్‌లు నిర్మించనున్నారు.హెచ్–సిటీలో భాగంగా ఇప్పటికే ఉప్పల్ కూడలిలో స్కై వాక్ అందుబాటులోకి వచ్చింది. రూ.25 కోట్లత వ్యయంతో రామంతాపూర్ రోడ్డు, నాగోల్, వరంగల్ రోడ్డు, మెట్టుగూడ మార్గాలతోపాటు.. ఉప్పల్ మెట్రోరైలు స్టేషన్‌ను కలుపుతూ ఈ స్కైవాక్ నిర్మించారు. అన్ని వైపులా మెట్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. రహేజా మైండ్‌స్పేస్ ప్రాంగణంలోనూ ఇలాంటి నిర్మాణం ఉపయోగకరంగా ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. అందుకే మరిన్ని స్కై వాక్‌లు అవసరమని జీహెచ్ఎంసీ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.హెచ్ సిటీ ప్రాజెక్టు కింద తాజాగా మున్సిపల్ శాఖ రూ.5,942 కోట్ల అంచనా వ్యయంతో 23 పనులు చేపట్టాలని హెచ్ఎండీఏకు పరిపాలన అనుమతి ఇచ్చింది. మొదట 2 కూడళ్ల వద్ద.. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ కూడలిలో రూ.459 కోట్లతో 2 ఫ్లైఓవర్లు, 2 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రూ.158 కోట్లతో విప్రో చౌరస్తాలో ఓ ఫ్లైఓవర్, ఐసీఐసీఐ చౌరస్తాలో అండర్‌పాస్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఫోర్త్ సిటీ విషయంలో రేవంత్ గట్టి లక్ష్యాలను పెట్టుకున్నారు. ఓ ప్రణాళికాబద్ధమైన నగరంగా హైదరాబాద్ ఆధారంగా దాన్ని అభివృద్ధి చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పలు రంగాల హబ్‌లను అక్కడ ఏర్పాటు చేయాడానికి ప్రతిష్టాత్మక సంస్థలతో చర్చలు జరిపారు. ఫార్మా రంగానికి పెద్ద పీట వేసేలా చర్యలు ఉన్నా.. ఏఐ సిటీ సహా అనేక టెక్నాలజీ అధికారిత సిటీలను ఏర్పాటు చేయాలని సీఎం ప్రయత్నిస్తున్నారు

# హాస్యనటుడు, నూటొక్క జిల్లాల అందగాడు

# నూతన్ ప్రసాద్ –నేడు ఆయన జయంతి



ఆయన అసలు పేరు తడినాధ వరప్రసాద్. 1970వ, 80వ దశకములో తెలుగు సినిమా రంగములో ప్రసిద్ధి చెందిన హాస్య నటుడు, ప్రతినాయకుడు.

నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో జన్మించాడు. బందరులో ఐటిఐ చదివిన ప్రసాద్, నాగార్జునసాగర్, హైదరాబాదులో ఉద్యోగాలు చేశాడు.

ఎచ్ఎఎల్ లో ఉద్యోగం చేస్తున్న సమయంలో రంగస్థల నటుడు, దరశ్శకుడైన భాను ప్రకాష్ పరిచయం అయ్యాడు. భాను ప్రకాష్ స్థాపించిన 'కళారాధన' సంస్థ తరపున ప్రదర్శించిన 'వలయం', ' గాలివాన', 'కెరటాలు' వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యాడు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించాడు.


1973 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశాడు. ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాలరావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది. ఈ చిత్రము విజయముతో తదుపరి అనేక చిత్రాలలో ప్రతినాయకుని పాత్రలు వచ్చాయి. అవన్నీ ఈయన తనదైన శైలిలో పోషించాడు. ఈయన తనదైన శైలిలో పలికే సంభాషణలతో ప్రతినాయక పాత్రలకు హాస్యవన్నె లద్దారు. అనేక చిత్రాలలో అగ్ర నటులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, చిరంజీవి సరసన హాస్య, ప్రతినాయక, సహాయ మొదలైన విభిన్న పాత్రలు పోషించాడు. ఒక చిత్రంలో కథానాయకునిగా కూడా నటించాడు.

నూతన్ ప్రసాద్ సైతాన్గా నటించిన రాజాధిరాజు చిత్రముతో ఈయన నట జీవితము తారాస్థాయికి చేరుకొన్నది. 1984 లో సుందరి సుబ్బారావు చిత్రంలో నటనకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2005 లో ఎన్టీఆర్ పురస్కారం లభించింది. తన 365వ సినిమా 'బామ్మమాట బంగారుబాట' చిత్రీకరణ సమయంలో జరిగిన ప్రమాదంలో గాయపడి కొంతకాలం నటజీవితామనికి దూరంగా ఉన్నా తిరిగి కోలుకుని నటించడం మొదలెట్టి, 112 సినిమాలలో నటించాడు. కాళ్ళు అచేతనావస్థలో ఉండిపోయిన కారణంగా పరిమితమైన పాత్రలనే పోషించగలిగాడు. 'దేశం చాలా క్లిష్టపరిస్థితిలో ఉంది' 'నూటొక్క జిల్లాల అందగాడిని' అనే డైలాగులు ప్రేక్షకాదరణ పొందాయ. ఎన్ని వైవిధ్యమైన పాత్రలు, ఏ ప్రాత పోషించినా ప్రాణం పోసేవాడు.. ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కొద్ది రోజులు రవీంద్ర భారతికి ఇన్‌ఛార్జ్ గా ఉన్నాడు. వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ అభిమాని.మార్చి 30, 2011 బుధవారం హైదరాబాదులో అనారోగ్యంతో కన్నుమూశాడు.

# తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన

# ఆంగ్లేయుడు సిపి బ్రౌన్. –నేడు ఆయన వర్ధంతి.



తొలి తెలుగు శబ్దకోశమును ఈయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్ ను పరిగణిస్తారు.ఉద్యోగ రీత్యా భారత దేశానికి వచ్చిన ఈ విదేశీయుడు తెలుగు వాక్యాన్ని ఆంగ్లం కబళిస్తున్న ఆ రోజుల్లోనే తెలుగు నేర్చుకున్నారు.

కనుమరుగయ్యే స్థితిలో ఉన్న తెలుగుని పునః ప్రతిష్ట చేశాను అని ఆయనే చెప్పుకున్నాడు కూడా.మద్రాసులో ఉద్యోగం చేసే సమయంలో తెలుగు మాట్లాడటం తప్పని సరి అయ్యింది. నాడు తెలుగు నేర్చుకోవటానికి సరైన విధానాలు, పద్ధతులు లేనందున పండితుల వద్ద స్వయంగా తెలుగులో శిక్షణ పొందాడు.అంతేకాదు, తెలుగులో పాండిత్యాన్ని సంపాదించి, తెలుగు నిఘంటువుతో సహా అనేక రచనలు చేశాడు. ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభావుడు.బ్రౌన్ తెలుగు భాషాభిమానే కాకుండా మానవతావాది కూడా. తన సొంత ఆదాయంతో కడప, మచిలీపట్నం ప్రాంతాలలో పాఠశాలలను నిర్మించాడు. పండితులకు, విద్వాంసులకు జీత భత్యాలు కూడా తానే స్వయంగా చెల్లించే వాడు. ఆ కారణంగా అప్పుల పాలు కూడా అయ్యాడు. తర్వాత ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు.వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలో అనువదించి ఖండాంతర వ్యాప్తి చేశాడు. నలచరిత్ర, ఆంధ్రమహాభారతం, శ్రీమద్ భాగవతం లను ప్రచురించాడు. అవే కాకుండా పలు గ్రంథాలకు తెలుగు మరియు ఆంగ్ల భాష లో ప్రచురణ భాగ్యం కల్పించాడు.వేమన, సుమతి శతకాలతో పాటుగా పల్నాటి యుద్ధం లాంటి చారిత్రిక కావ్యాలను నన్నయ్య, తిక్కన, గౌరన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజ భూషణుల కృతుల పరిష్కరణ – ప్రచురణల వ ం ు ద్రి ం ప చే సా డ ు . ల ం డ న్ విశ్వవిద్యాలయంలో తెలుగు కోర్సును కూడా ప్రారంభించాడు. కడపలో భవనం నిర్మించుకుని సాహితీ వ్యాసంగాన్ని ఏర్పాటు చేశాడు. విరివిగా దానధర్మాలు చేసేవాడు.తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వ్యాకరణ గ్రంధాలు రచించారు. "ఆంధ్ర గీర్వాణ ఛందము" అనే పుస్తకం తామే స్వయంగా రచించాడు. నాటి తెలుగు కవులు, సాహిత్య విమర్శకులు అందరి అభినందనలను , ప్రశంశలను అందుకున్నాడు . తెలుగు భాషకు ఇంత సేవ చేశాడు కనుకనే బ్రౌన్ విదేశీయుడు అయినా, ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో బ్రౌన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నారు.తెలుగు భాష గొప్పతనం తెలియాలి అంటే తెలుగు రచనలు చదవాలి, తెలుగు సంస్కృతి గురించి తెలియాలి. ఎందరో మహానుభావులు ఎంతో శోధించి, సాధించి మనకోసం ఎన్నో గ్రంధాలు, పురాణాలు, పుస్తకాలు, కావ్యాలు రచించారు మన తెలుగు వారి కోసం. అలాంటి మన తెలుగు నీ మనమే కాదనుకుని పరిస్థితి వచ్చింది. మన తెలుగుని మనమే కాపాడుకుందాం. రండి మనం అందరం ముందడుగు వేద్దాం...జై తెలుగు తల్లి! జీవిత విశేషాలు ..సి.పి.బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసు లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాధమిక జ్ఞానాన్ని సంపాదించాడు.1820 ఆగష్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పనిచేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయ్యింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేకపోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఈ ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైనచోట్ల పనిచేసి, 1826 లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాసమేర్పరచుకొన్నాడు. అక్కడ ఒక బంగళా కొని, సొంత డబ్బుతో పండితులను నియమించి, అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉండేవాడు కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజనవసతి కూడా కల్పించాడు. దానధర్మాలు విరివిగా చేసేవాడు. వికలాంగులకు సాయం చేసేవాడు. నెలనెలా పండితులకిచ్చే జీతాలు, దానధర్మాలు, పుస్తక ప్రచురణ ఖర్చుల కారణంగా బ్రౌను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అప్పులు కూడా చేసాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా ఇండియా వచ్చాడు. బ్రౌను మానవతావాది. 1832–33లో వచ్చిన గుంటూరు కరువు లేదా డొక్కల కరువు లేదా నందన కరువు సమయంలో ప్రజలకు బ్రౌను చేసిన సేవలు ప్రశంసలందుకున్నాయి. ఆ సమయంలో కరువును కరువుగా కాక కొరతగా రాయాలని అధికారులు చెప్పినా, అలానే పేర్కొనడంతో వారి అసంతృప్తిని ఎదుర్కొన్నాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్ లో అవివాహితునిగానే మరణించాడు. ఈయనను కెన్సెల్ గ్రీన్ స్మశానంలో సమాధి చేశారు.స్మృతి చిహ్నం... బ్రౌన్ స్మృతి చిహ్నంగా, కడపలో ఆయన నివసించిన బంగళా స్థలంలో ప్రభుత్వము, ప్రజలు సంయుక్తంగా గ్రంథాలయాన్ని నిర్మించారు. వివిధ సంస్థలు, వ్యక్తులు గ్రంథాలను విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం ఇది భాషా,సాహిత్య పరిశోధనా కేంద్రంగా ద్రవిడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పని చేస్తోంది.

# అలజడి రేపుతున్న పెద్దపులులు.. చిరుత పులులు.

అదిలాబాద్, డిసెంబర్ 11, పెద్దపులులు.. చిరుత పులులు.. ఇలా పది పులులు తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో అలజడి రేపుతున్నాయి. ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఒకేసారి ఇన్నిపులులు గ్రామాల్లోకి రావడంతో అటవీ శాఖ అధికారులు కూడా వాటిని పట్టుకుని బంధించేందుకు చేసిన ప్రయత్నాలు మాత్రం ఫలించడం లేదు. కొన్ని చోట్ల పశువులు వాటికి ఆహారంగా మారుతున్నాయి. దీంతో ఇటు ప్రజలకు, అటు అటవీ శాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పుడు వచ్చిన పులులన్నీమగపులులుగా అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పులులు ఈ సీజన్ లోనే వందల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి తమ తోడు కోసం వెతుక్కుంటాయని చెబుతున్నారు. పెద్ద పులులు, చిరుత పులులు అరణ్యాలనువదిలి జనావాసాల్లోకి వస్తున్నాయి. కుమురం భీం జిల్లాలో ఇటిక్యాలపాడులో పెద్దపులి పత్తిచేనులో ఉన్న లక్ష్మిపై పంజా విసిరింది. దీంతో లక్ష్మి మరణించింది. తర్వాత ఆ ప్రాంతంలోనే సురేష్ అనే యువకుడిపై దాడికి దిగింది.అయితే సురేష్ మాత్రం పెద్దపులి దాడికి గురై ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నాడు. ఇటిక్యాలపాడులో తిరుగుతున్న పెద్దపులి ఇంతవరకూ అటవీ శాఖ అధికారులు పట్టుకోలేకపోయారు. డ్రోన్ కెమెరాలతో దాని సంచారం తెలుస్తున్నప్పటికీ దానిని బంధించేందుకు చేసిన ప్రయత్నాలు మాత్రం సఫలం కావడం లేదు. ఈ పెద్దపులి మహారాష్ట్ర నుంచి వచ్చిందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ జిల్లాలో కూడా మరో పెద్ద పులి సంచరిస్తుందని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాత్రం హెచ్చరికలు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్ లోనూ పలు చోట్ల చిరుత పులి సంచారం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో చిరుత పులి సంచరిస్తుండగా స్థానికులు చూసి వీడియో తీసి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ చిరుత పులి ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చిందని చెబుతున్నారు. అలాగే అల్లూరి జిల్లాలోనూ మరో పులి సంచరిస్తుంది. వైఎస్ఆర్ జిల్లాలో పులితో పాటు పులిపిల్ల తిరుగుతూ కనిపించిందని స్థానికులు చెబుతున్నారు.తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు మండలంలో పశువులపై దాడి చేసింది. దానినిచిరుత పులిగా పాదముద్రలను చూసి అటవీ శాఖ అధికారులు గుర్తించారు.పశువులపై పడి వాటిని చంపేస్తున్నాయి. ప్రకాశం జిల్లా అర్థవీడు మండలంలోనూ పులి సంచారం ఉందని తేలింది. మేక కోసం వెళ్లిన ఆవును చంపేసిందని స్థానికులు చెబుతున్నారు. అనంతపురం జిల్లా కల్యాణ దుర్గం నియోజకవర్గంలోనూ, నెల్లూరు జిల్లా పెంచలకోన ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుండటం స్థానికుల కంట పడింది.దీంతో ఆ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారు. మగపులులు ఆడపులులతో జత కట్టేందుకు వందల కిలోమీటర్లు దూరం ప్రయాణించి వెతుక్కుంటూ జనావాసాల్లోకి వస్తున్నాయి. ఈ సమయంలో పులి క్రూరంగా ఉంటుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా పులి కాని చిరుత పులి కాని ఒకసారి ఆహారం దొరికితే మరో వారం రోజుల వరకూ దానికి ఆకలి వేయదు. నీటికోసం కూడా పెద్దగా వెతకదన్నది అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.ఆహారం దొరికినప్పుడు ఒకేసారి ఇరవై కేజీల వరకూ తినడం పులి అలవాట్లలో ఒకటిగా చెబుతున్నారు. వేట చేసి ఆహారాన్ని ఒకసారి పొందిన తర్వాత తిరిగి అది ఆహారం కోసం ప్రయత్నించవని, దాడులు చేయవని అంటున్నారు. మొత్త పది పులులు రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతుండటం అటవీ శాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. వారంతా రేయింబవళ్లూ పులులను బంధించడానికి ప్రయత్నిస్తున్నా వీరు ఏర్పాటు చేసిన బోన్లకు చిక్కడం లేదు. దీంతో ప్రజలు పులి ఎప్పుడు దాడి చేస్తుందోనన్నభయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మరి ఇంత పెద్ద సంఖ్యలో ఒకేసారి తెలుగు రాష్ట్రాల్లోని జనావాసాల్లో పులుల సంచారం ఉండటం ఇదే ప్రథమమని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.

వణుకుతున్న జనాలు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్‌లో పెద్దపులి మరోసారి కలకలం రేపింది. సిర్పూర్ మండలంలోని హుడుకిలిలో ఆవు దూడపై దాడి చేసింది. రైతు దంద్రె రావుజీ తన ఇంటి వద్ద కట్టేసి ఉంచిన దూడపై మంగళవారం వేకువజామున పులిదాడి చేసింది. అరుపులు విన్న స్థానికులు కేకలు వేయడంతో పులి అక్కడ నుంచి సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. పులి వెళ్లిపోయిందని స్పాట్‌కు వచ్చిన చూస్తే లేగదూడ తీవ్ర గాయాలతో పడి ఉంది. పులి దాడిలో గాయపడ్డ లేగదూడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. తమ గ్రామంలోకి పెద్దపులి రావడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. ఎటు నుంచి పులి వచ్చి దాడి చేస్తుందో అని కంగారు పడుతున్నారు.

పులి దాడి గురించి స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని పులి పాదముద్రలు సేకరించారు. స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పులి వస్తుందని భయపడొద్దని బయటకు వెళ్లాలంటే గుంపులుగా వెళ్లాలంటూ సూచిస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. శబ్దాలు చేస్తూ పనులు చేసుకోవాలన్నారు. సమీప గ్రామాల ప్రజలు ఎవరికైనా పులి కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. పులికి ఎలాంటి హాని చేయొద్దని అది పెద్ద నేరమని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పశువులను పులి చంపిన, దాడి చేసిన వారికి అటవీశాఖ తరఫున పరిహారం అందజేస్తామన్నారు.

వరంగల్ జిల్లాల్లోనూ అడుగులు

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అలుబాక బోధాపురం సమీపంలో పెద్దపులి కలకలం సృష్టించింది. మిర్చి తోటలకు వెళ్లే దారిలోని గోదావరి పాయలో కొందరు స్థానికులు పెద్దపులి అడుగులను గుర్తించారు. భయపడిపోయి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు అలుబాక బోధాపురం శివారులోని అడుగులను పరిశీలించారు.అవి పెద్దపులి అడుగులేనని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. గోదావరి తీర ప్రాంతంలో కొంతమంది రైతులు పుచ్చతోటలు సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి తోటల వద్ద పడుకున్న సమయంలో పెద్ద పులి అరుపులు వినిపించినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. పెద్దపులి జాడ దొరికే వరకు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు.వెంకటాపురం మండలం అలుబాక శివారు అటవీ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి అడుగులను బట్టి.. అది ఎటువైపు వెళ్లి ఉంటుందోనని అటవీ శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. పెద్దపులి ఆచూకీని కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. జనావాసాల్లోకి పులి ప్రవేశిస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో పులి ఆచూకీకి కనిపెట్టేందుకు శ్రమిస్తున్నారు.గతంలో కూడా ములుగు జిల్లాలోని ములుగు, తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు ఉన్నాయి. అప్పట్లో తాడ్వాయి మండలంలోని కామారం అటవీ ప్రాంతంలో ఓ పెద్ద పులి పశువుల మందపై దాడికి ప్రయత్నించింది. ఆ తరువాత మంగపేట మండలంలో ఓ లేగ దూడపై దాడి చేసి, చంపేసింది. కొద్ది రోజులకు మంగపేట మండలంలోని శ్రీరాంనగర్ గొత్తికోయ గూడెం సమీపంలో మేత కోసం వెళ్లి ఆవుల మందపై కూడా పెద్ద పులి దాడికి దిగింది. ఈ దాడిలో ఓ లేగ దూడ మృత్యు వాత పడింది.ఇలా పెద్దపులి సంచారం తరచూ కలకలం రేపుతుండగా.. ఇప్పుడు మరోసారి అదే భయం జనాలకు పట్టుకుంది. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అలుబాక బోధాపురం అటవీ ప్రాంతంలో సంచరించిన పెద్ద పులి ఎటువైపు వెళ్లిందో తెలుసుకునేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. పులి ఆచూకీ కోసం ఆ చుట్టుపక్కల ప్రాంతాలను గాలిస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. అధికారులు పశువుల కాపరులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పులి అడుగు జాడలతో పాటు ఇతర ఏ సమాచారం ఉన్నా.. వెంటనే తమకు చేరవేయాల్సిందిగా స్థానికులకు సూచించారు.

# మెగా ఫ్యామిలీ ఇలా... మంచు ఫ్యామిలీ అలా

హైదరాబాద్, డిసెంబర్ 11, ఎంటర్‌టైన్‌మెంట్ ఫీల్డ్‌లో టామ్ అండ్ జెర్రీ సిరీస్ ఎంత ఫేమస్సో ఫిల్మ్ ఇండస్ట్రీలో చిరంజీవి వర్సెస్ మోహన్ బాబు తగాదాలు అంతే ఫేమస్. పైకి మేమంతా ఫ్రెండ్స్ అని చెప్పుకుంటూనే ఉన్నా సమయం దొరికినప్పుడల్లా వారి మధ్య విభేదాలు, సెటైర్లు కంటిన్యూ అవుతూనే వస్తున్నాయి. చిరంజీవితో తనను తాను కంపేర్ చేసుకోవడం పోటీ పడడం మోహన్ బాబు చాలా కాలం నుంచి చేస్తూనే వచ్చారు. గొప్ప నటుడుగా పేరున్న మోహన్ బాబు చిరంజీవి సినిమాలుకు గట్టి పోటీ ఇచ్చారు. విలన్‌గా ప్రస్తానం ప్రారంభించి హీరోగా కలెక్షన్ కింగ్‌గా ఎదిగారు. ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య జరిగిన వివాదాలతో ఆ రెండు కుటుంబాల వ్యవహారాలపై వద్దన్నా కంపేరిజన్ వస్తూనే ఉంటుంది. ఇప్పుడు ఒకేరోజు జరిగిన రెండు ఇష్యూలు మళ్లీ మెగా వర్సెస్ మంచు పోలికను తెరపైకి తెచ్చింది.9 డిసెంబర్ 2024 మెగా ఫాన్స్ మర్చిపోలేని రోజు. మెగా బ్రదర్‌గా ఫ్యాన్స్‌కి మెగా హీరోస్‌కి మధ్యలో వారధిలా పనిచేసే నాగబాబుని ఏపీ మంత్రి వర్గంలోకి తీసుకుంటున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జనసేన విజయం వెనకాల ఈ ఎన్నికల్లో నాగబాబు పడిన కష్టం చాలా పెద్దదే. ఆయనకు టిటిడి ఛైర్మన్ లేదా రాజ్యసభ సభ్యత్వం లభిస్తుంది అని అందరూ అంచనా వేశారు. కానీ వాటిపై ఆశ లేదంటూ ఆయన తప్పుకున్నారు. నాగబాబు పడిన శ్రమకు సరైన గౌరవం దక్కాలంటూ తమ్ముడు పవన్ కల్యాణ్ ఏకంగా మంత్రినే చేశారు. పైకి చెప్పకపోయినా నాగబాబుకి మంత్రి పదవి దక్కడంలో పవన్ పాత్రని పక్కన పెట్టలేం. నరసాపురంలో 2019లో ఓటమి చెందినా 2024లో పోటీకి సిద్ధపడ్డారు. అనకాపల్లి సీటు కోసం ప్రయత్నించారు. కానీ కూటమి కోసం తప్పుకోవాల్సి వచ్చింది. అయినా నాగబాబు ఏమాత్రం స్థైర్యం కోల్పోలేదు. పైగా తమ్ముడి వెంటే ఉన్నారు. వైపు రాజకీయంగా అన్నయ్య చిరంజీవితో సైద్ధాంతిక విభేదాలు ఉన్నా పవన్ మాత్రం ఆయన్ని తన తండ్రి లాగానే ట్రీట్ చేశారు. ఎన్నికల్లో గెలవగానే వెళ్లి ఆయన కాళ్ళ మీద పడిన దృశ్యం అభిమానులే కాకుండా తెలుగు వాళ్లందరి గుండెలను తడిమింది. రాజకీయ విభేదాలు ఉన్నా మెగా బ్రదర్స్ మాత్రం ఎప్పుడు ఒకేలా ఉన్నారు.9 డిసెంబర్ 2024 క్రమశిక్షణకు మారు పేరుగా ఉన్న మంచు మోహన్ బాబు కుటుంబానికి ఒక చెడ్డ రోజు అనే చెప్పాలి. ఆ కుటుంబంలో రేగిన గొడవ ఏకంగా ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునే వరకూ వెళ్ళింది. గతంలో కూడా తన ఇంటికి వచ్చి అన్నయ్య మంచు విష్ణు దాడికి దిగుతున్నారంటూ ఒక వీడియోను రిలీజ్ చేశారు మనోజ్. తర్వాత గొడవ సద్దుమణిగినా నిన్న ఏకంగా కేసులు వరకూ ఈ గొడవ వెళ్ళింది. తన ఆత్మగౌరవం కోసం పోరాడుతున్నాను తప్ప ఆస్తుల కోసం కాదంటూ మంచు మనోజ్ చెప్పారు. దుబాయ్‌లో ఉన్న మంచు విష్ణు హైదరాబాద్ చేరుకున్నారు. ఏ కుటుంబం కుటుంబంలోనైనా గొడవలు సహజమని త్వరలోనే అన్ని సర్దుకుంటాయని చెప్పారు. అన్నదమ్ముల మధ్య జరుగుతున్న గొడవను సద్దుమణిగేలా చేయడానికి పెద్దలు రంగంలో దిగారు. ఏదేమైనా మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవలు ఇలా రచ్చ కెక్కడం మోహన్ బాబు అభిమానుల్ని బాధిస్తోంది. అప్పుడెప్పుడో చిరంజీవికి వజ్రోత్సవాల సందర్భంగా లెజెండ్ అని బిరుదు ఇచ్చి మోహన్ బాబుకి సెలబ్రిటీ అనే టైటిల్ ఇవ్వడంతో గొడవ మొదలైంది. తాను ఎందుకు లెజెండ్ కాదంటూ మోహన్ బాబు వేదికపైనే నిర్వాహకులను ప్రశ్నించారు. దీనికి చిరంజీవి కూడా బాధపడుతూనే రిప్లై ఇచ్చారు. అప్పుడు మొదలైన మోహన్ బాబు లబ మెగాస్టార్ పోలికలు మధ్యలో కొంత కాలం సద్దుమణిగినట్టే కనిపించినా 'మా ' ఎన్నికల సందర్భంగా మళ్లీ మొదలయ్యాయి. సోషల్ మీడియా విపరీతంగా పెరిగిపోయిన ఈ రోజుల్లో రెండు పెద్ద ఫ్యామిలీలో నెలకొన్న రెండు ఘటనలను పోలుస్తూ పోస్టులు పెడుతున్నారు. ఏదైనా టాలీవుడ్‌లో ప్రభావం చూపించే అతిపెద్ద కుటుంబాల్లో ఒకటైన మంచు ఫ్యామిలీలో నెలకొన్న వివాదం త్వరలోనే ముగిసిపోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# ముహూర్తం... కుదిరినట్టేనా

మెదక్, డిసెంబర్ 11,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే జనంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఆయన ముందుగా డిసెంబరు 9వ తేదీ నుంచి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అన్నది మాత్రం సందేహంగా మారింది. కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావడంతో ఇక అసెంబ్లీ సమావేశాలకు హాజరై కేసీఆర్ రాజకీయాల్లో రీ ఎంట్రీ ఇస్తారా? లేదా? అన్నది గులాబీ పార్టీలో ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ సమావేశాలకు రావాలంటూ కాంగ్రెస్ నేతలు ఛాలెంజ్ ల మీద ఛాలెంజ్ లు విసురుతున్న నేపథ్యంలో ఆయన సభకు వచ్చి తన ప్రసంగాలతో అధికార పార్టీని ఇరుకున పెట్టే అవకాశాలు లేకపోలేదని గులాబీ పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి తర్వాత జనంలోకి వచ్చి ప్రభుత్వ నిర్ణయాలకు, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా పర్యటనలు చేస్తారంటున్నారు.2023 ఎన్నికల ఫలితాలు వస్తుండగానే నేరుగా కారులో ఎర్రవెల్లిలోని ఫాం హౌస్ కు వెళ్లిపోయిన కేసీఆర్ ఇక పెద్దగా ఎక్కడా కనిపించలేదు. తర్వాత బాత్ రూంలో జారిపడి కాలు తుంటె విరగడంతో కొంత కాలం విశ్రాంతి తీసుకున్నారు. తర్వాత కుమార్తె కవిత జైలుకెళ్లడంతో ఇక ఆయన బయటకు రాలేదు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చినప్పటికీ జీరో రిజల్ట్ రావడంతో ఆ ఎన్నికల ఫలితాల తర్వాత అస్సలు బయటకు రావడం లేదు. పార్టీ నుంచి ముఖ్యమైన నేతలు వెళ్లిపోతున్నా పట్టించుకోవడం లేదు. పెద్దగా ఆయన సీరియస్ గా తీసుకోలేదు. ఇది రాజకీయాల్లో సాధారణమేనని భావించినట్లున్నారు. అందుకే నేతలు వెళ్లిపోకుండా ఎలాంటి హడావిడి చేయలేదు. ఆయనకు రాజకీయాలు కొత్త కాదు. ఎటు పవర్ ఉంటే అటు వైపు వెళ్లేవారు ఎక్కువ మంది ఉంటారన్నది ఆయనకు తెలుసు. అయితే తాను బలంగా నమ్మిన వారు వెళ్లిపోవడాన్ని మాత్రం ఒకింత కేసీఆర్ జీర్ణించుకోలేకపోయారంటున్నారు ముఖ్యంగా కె. కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి నేతలు పార్టీని వీడినప్పుడు కేసీఆర్ ఒకింత బాధపడ్డారని, మిగిలిన వాళ్ల విషయంలో పెద్దగా రెస్పాండ్ కాలేదని గులాబీ పార్టీ నేతలు చెబుతారు. అయినా సరే వారిని ఆగాలని కేసీఆర్ కోరలేదు. పార్టీ బాధ్యతలను కూడా పూర్తిగా కుమారుడు కేటీఆర్ కు అప్పగించారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. ఎవరైనా నేతలు కలవాలనుకుంటే కేసీఆర్ తో మాట్లాడాలనుకుంటే ఫాం హౌస్ కు వెళ్లాల్సిందే. అక్కడి నుంచి పిలుపు వస్తే తప్ప నేతలు వెళ్లే అవకాశం లేదు. అందుకే నేతలకు కూడా ఆయన దూరంగా ఉన్నారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మహబూబ్ నగర్ లోనే ఈ విషయం చెప్పారు. తనను ఓడించినా ఒరిగేదేమీ లేదని, తాను ఫామ్ హౌస్ లో వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన కేసీఆర్ అదే మాటకు కట్టుబడి అలాగే ఉంటూ వస్తున్నారు. జిల్లాల పర్యటనలకు కూడా రావడం లేదు. పార్టీ ముఖ్యమైన కార్యక్రమాలను కూడా పట్టించుకోవడం లేదు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావడంతో కేసీఆర్ త్వరలోనే జనంలోకి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తొలుత డిసెంబరు 9వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. ఆయన అసెంబ్లీకి వచ్చి తన గళం వినిపిస్తారంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు కూడా రాకుండా ఫాం హౌస్ కే పరిమితమయ్యారన్న విమర్శల నుంచి బయటపడేందుకు ఆయన సభకు వస్తారని చెబుతున్నారు. ముఖ్యమైన అంశాలపై ఇప్పటికే ఆయన అధ్యయనం చేస్తున్నారని చెబుతున్నారు. తన ప్రసంగాలను సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఆయన కేసీఆర్.. చివరి నిమిషంలో మనసు మార్చుకుంటే ఎవరూ ఏమీ చేయలేమన్న కామెంట్స్ కూడా పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. మరోవైపు సంక్రాంతి పండగ తర్వాత పూర్తిగా జనంలో ఉండేలా కేసీఆర్ ప్లాన్ చేసుకుంటున్నారని చెబుతున్నారు. క్యాడర్ లో, లీడర్లలో పూర్తిగా మళ్లీ యాక్టివ్ నెస్ తెచ్చేలా కేసీఆర్ పర్యటనలు సాగనున్నాయని తెలిసింది. ఇందుకోసం వరంగల్ నుంచి ఆయన జిల్లాల సభలకు శ్రీకారం చుడతారని చెబుతున్నారు. మొత్తం మీద కేసీఆర్ రీ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కే అవకాశాలున్నాయి.

# రూపుమారుతున్న రైల్వేస్టేషన్లు

సికింద్రాబాద్, డిసెంబర్ 11, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా.. యాదాద్రికి సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రకటన చేసింది. యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్ లను విడుదల చేసింది. ఆలయం రూపంలో ప్రతిపాదిత డిజైన్ ఉంది.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. యాదాద్రి రైల్వే స్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నట్టు.. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రూ.24.5 కోట్లతో..యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్టు వివరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.దేశంలోని రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించింది. రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు.

మొదటి విడతలో 21..

యాదాద్రి (యాదాద్రి భువనగిరి)- రూ.24.5 కోట్లు

హైదరాబాద్ (నాంపల్లి) - రూ.309 కోట్లు

నిజామాబాద్ - రూ.53.3 కోట్లు

కామారెడ్డి - రూ.39.9 కోట్లు

మహబూబ్‌నగర్ - రూ.39.9 కోట్లు

మహబూబాబాద్ - రూ.39.7 కోట్లు

మలక్‌పేట్ (హైదరాబాద్)- రూ.36.4 కోట్లు

మల్కాజ్‌గిరి (మేడ్చల్) - రూ.27.6 కోట్లు

ఉప్పుగూడ (హైదరాబాద్)- రూ.26.8 కోట్లు

హఫీజ్ పేట (హైదరాబాద్) - రూ.26.6 కోట్లు

హైటెక్ సిటీ (హైదరాబాద్) -రూ. 26.6 కోట్లు

కరీంనగర్ - రూ.26.6 కోట్లు

రామగుండం (పెద్దపల్లి)- రూ.26.5 కోట్లు

ఖమ్మం - రూ.25.4 కోట్లు

మధిర (ఖమ్మం) - రూ.25.4 కోట్లు

జనగాం - రూ.24.5 కోట్లు

కాజీపేట జంక్షన్ (హన్మకొండ)- రూ.24.5 కోట్లు

తాండూర్ (వికారాబాద్)- రూ.24.4 కోట్లు

భద్రాచలం రోడ్ (కొత్తగూడెం)- రూ.24.4 కోట్లు

జహీరాబాద్ (సంగారెడ్డి)- రూ.24.4 కోట్లు

ఆదిలాబాద్ - రూ.17.8 కోట్లు

ఏం చేస్తారు..

రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా.. స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారు. స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' షాపులు, ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.రైల్వే స్టేషన్ లో బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయనున్నారు. దీంతోపాటు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం, నగరానికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను అనుసంధానం చేయడం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర-పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు, అవసరమయ్యే ఇతర వసతులను కూడా 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా చేపట్టనున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 ఏళ్ల అవసరాలు తీర్చేవిధంగా అభివృద్ధి చేసేందుకు రూ. 715 కోట్లు, చర్లపల్లి టర్మినల్ అభివృద్ధికి రూ.221 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే.

## లక్కీ భాస్కర్ సినిమా స్టైల్లో రాబరీ

హైదరాబాద్, డిసెంబర్ 11, ఇటీవల విడుదలైన లక్కీ భాస్కర్ సినిమా.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన విషయం తెలిసిందే. వెంకీ అట్లూరీ డైరెక్షన్‌లో దుల్కర్ సల్మార్ హీరోగా నటించిన లక్కీ భాస్కర్ సినిమాలో.. కొంతమంది బ్యాంకు అధికారులు ఎలా మోసాలకు పాల్పడతారు..? నకిలీ స్టేట్ మెంట్లు, ఫోర్జరీలతో కోట్లకు కోట్లు ఎలా కొల్లగోడతారన్నది కళ్లకు కట్టినట్టుగా చూపించారు. అయితే.. సినిమాలో స్టాక్ మార్కెట్‌ను శాసించే ఓ వ్యక్తి కేంద్రంగా సాగే కథలో.. బ్యాంకు అధికారులంతా ఎలా భాగమై అవినీతికి అలవాటు పడతారనేది చూపించారు. అయితే.. అది కొన్ని నిజమైన సంఘటనలను ఆధారంగా చేసుకుని కల్పిత పాత్రలతో సినిమాగా తెరకెక్కించగా.. ఇక్కడ కొందరు బ్యాంకు అధికారులు మాత్రం నిజంగానే అవినీతికి పాల్పడి.. కోట్లకు కోట్లే మింగేశారు. నకిలీ చెక్కులు, ఫోర్జరీలతో ఓ ఎన్నారై ఖాతాను ఖాళీ చేసేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన.. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. ఆస్ట్రేలియా న్యూసౌత్ వేల్స్, సిడ్నీ క్వాకర్స్ హిల్, లవర్ గ్రోవ్‌డ్రైవ్‌లో నివాసముండే పరితోష్ ఉపాధ్యాయ్‌కు హైదరాబాద్‌లోని బేగంపేట యాక్సిస్ బ్యాంక్‌లో 2017 నుంచి ఖాతా ఉంది. అయితే.. 2024, అక్టోబర్ 21న యాక్సిస్ బ్యాంకు ఖాతాను మూసివేసినట్టుగా మెయిల్ వచ్చింది. ఆ మెయిల్ చూసుకుని పరితోష్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. అదేంటని.. చూస్తే తన ఖాతా ఖాళీ అయినట్టు గుర్తించాడు.దీంతో.. బ్యాంకుకు వెళ్లి విచారించగా.. 42 చెక్కులతో డబ్బులు డ్రా చేసినట్టుగా తేలటంతో అసలు విషయం అర్థమైంది. ఎవరో నకిలీ చెక్కులతో, తన సంతకాన్ని ఫోర్జరీ చేసి డబ్బులు దోచుకున్నట్టు పరితోష్ గుర్తించాడు. ఈ విషయంపై బ్యాంకు సీఈవోను సంప్రదించగా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు.అయితే.. సదరు బ్యాంకు సీనియర్ పార్ట్‌నర్ వెంకటరమణ, ఉద్యోగులైన.. సురేఖ, హరి విజయ్, శ్రీదేవి, రఘుతో కలిసి పరితోష్ ఖాతాలోని డబ్బులను కాజేసేందుకు పథకం రచించారు. పరితోష్ పేరు మీద నకిలీ చెక్కులు తయారు చేసి, దానిపై సంతకాలు ఫోర్జరీ చేసి ఖాతాదారుడికి తెలియకుండానే రూ.6.5 కోట్లు డ్రా చేసుకున్నట్టు తేలింది. అయితే.. ఇది కోర్టు రిఫర్ కేసు అయినా నెల రోజుల వరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. బ్యాంకుల్లో దాచుకుంటే తమ డబ్బు సురక్షితంగా ఉంటుందని భావిస్తే.. అధికారులు ఇలా చేయటం.. అది కూడా ఓ పేరున్న బ్యాంకులోని అధికారులు ఇలా మోసానికి పాల్పడటం ఖాతాదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

# సినిమా





## ఓటీటీలోకి 'తంగలాన్'




విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తంగలాన్'. ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఓటీటీ విడుదల వాయిదా పడుతూ వచ్చింది. ఈ సినిమా ఓటీటీ విడుదల నిలిపేయాలంటూ మద్రాసు కోర్టులో ప్రజాప్రయోజన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కొన్ని మతాలను కించపరిచారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు సెన్సార్ సర్టిఫికెట్ పొంది థియేటర్‌లో విడుదలైంది కాబట్టి ఓటీటీ విషయంలో నిర్ణయం తీసుకోలేమని కోర్టు తెలిపింది. దీంతో ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు లైన్ క్లియర్ అయింది. తాజాగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఇది స్ట్రీమింగ్ అవుతోంది. పా..రంజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో మాళవిక మోహనన్, పార్వతి తిరువొత్తు కథానాయికలు.

## 'ప్రణయ గోదారి' రిలీజ్‌కి రెడీ




సదన్, ప్రియాంక ప్రసాద్ జంటగా, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య పాత్రలో రాబోతున్న చిత్రం 'ప్రణయ గోదారి'. పిఎల్ విఘ్నేష్ దర్శకుడు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు. ఈ సినిమా ఈనెల 13న రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నిర్మాత రాజ్ కందుకూరి, హీరో సోహెల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఓ చిన్నారి గుండెకు సంబంధించిన ఆపరేషన్ కోసం చిత్ర బృందం ఆర్థిక విరాళాన్ని అందించింది. దర్శక, నిర్మాత విఘ్నేశ్ మాట్లాడుతూ, 'నేను ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఆస్తులన్నీ అమ్ముకున్నా. అప్పులు తెచ్చి మరీ సినిమా తీశాను. నా అన్న మార్కండేయ కోసం ఈ మూవీని చేశాను. ఆయన ఈ చిత్రానికి మంచి పాటలు, ఆర్‌ఆర్ ఇచ్చారు. ప్రసాద్ మంచి విజువల్స్ ఇచ్చారు. ఎన్నో అడ్డంకులు దాటుకుని చిత్రాన్ని అయితే తీశాను. కానీ రిలీజ్ చేయడానికి చాలా కష్టపడ్డాను. మళ్లీ అప్పు చేశాను. సినిమా తీయడం, రిలీజ్ చేయడం అంటే మామూలు విషయం కాదనే సంగతి నాకు ఇప్పుడు అర్థమైంది. పి.ఆర్.ఓ. సాయి సతీష్ వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. డిస్ట్రిబ్యూటర్లు కూడా ముందుకు వచ్చి మా సినిమాకు థియేటర్లు ఇస్తామని అన్నారు' అని తెలిపారు. 'ఈ టైటిల్ నాకు చాలా నచ్చింది. చాలా పాజిటివ్‌గా అనిపించింది.

## గోల్డెన్ గ్లోబ్స్‌లో రెండు నామినేషన్లు



'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రాన్ని పాయల్ కపాడియా తెరకెక్కించారు. హిందీ, మలయాళం, మరాఠీ భాషల్లో ఈ సినిమా రూపొందింది. ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై ఎన్నో అవార్డులు దక్కించుకున్న ఈ భారతీయ చిత్రానికి తాజాగా గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాల్లో రెండు నామినేషన్లు దక్కాయి. ఈ 82వ అవార్డు ఫంక్షన్లో బెస్ట్ నాన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ మోషన్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. దీంతో గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ అయిన తొలి భారతీయ మహిళగా పాయల్ కపాడియా రికార్డ్ సృష్టించారు. జనవరి 5న ఈ పురస్కార వేడుక జరగనుంది. మే నెలలో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే మరో నాలుగు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లోనూ ప్రదర్శన జరిగింది. ముంబయిలోని ఓ నర్సింగ్ హౌమ్‌లో పనిచేసే ఇద్దరు నర్సుల కథతో పాయల్ కపాడియా తెరకెక్కించిన చిత్రమిది. కని కుశ్రుతి, దివ్య ప్రభ కీలక పాత్రల్లో నటించారు.

## మా నాన్న, అన్న తరపున నేను క్షమాపణలు కోరుతున్నా..



మా నాన్న నాకు దేవుడు.. కానీ ఈరోజు కనిపిస్తున్న మా నాన్న మా నాన్న కాదు. నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. నేను ఎప్పుడూ ఎవరిని ఆస్తులు అడగలేదు. నా వ్యక్తిగత జీవితం గురించి మా నాన్నగారికి అపార్థంగా చెప్పారు. ప్రేమించి పెళ్లి చేసుకోవడంతోనే నా తండ్రితో నాకు విభేదాలు సృష్టించారు అని అన్నారు మంచు మనోజ్. నాకోసం వచ్చిన మీడియాపై మా నాన్న దాడి చేసినందుకు క్షమించండి అని అన్నారు మంచు మనోజ్. బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. తన భార్య ఏడు నెలల గర్భవతిగా ఉన్న సమయంలో ఎన్నో బాధలు అనుభవించిందని.. ఇప్పుడు కనిపిస్తున్న తన తండ్రి అలా ఉండేవాడు కాదని అన్నారు. "మా నాన్న నాకు దేవుడు.. కానీ ఈరోజు కనిపిస్తున్న మా నాన్న మా నాన్న కాదు. నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. నేను ఎప్పుడూ ఎవరిని ఆస్తులు అడగలేదు. నా వ్యక్తిగత జీవితం గురించి మా నాన్నగారికి అపార్థంగా చెప్పారు. ప్రేమించి పెళ్లి చేసుకోవడంతోనే నా తండ్రితో నాకు విభేదాలు సృష్టించారు. ఈ విషయంలో నా భార్య, ఏడు నెలల కూతురి పేరును లాగుతున్నారు. నేను సొంత కాళ్ల మీద నిలబడటానికి ప్రయత్నిస్తున్నాను. మీడియాపై దాడి చేయడం బాధ కలిగించింది. అందుకు క్షమాపణ చెబుతున్నాను. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి అన్ని నిజాలను బయటపెడతాను" అంటూ తీవ్ర భావోద్వానికి గురయ్యారు మంచు మనోజ్. ఇదిలా ఉంటే నిన్న రాత్రి హైదరాబాద్ జల్ పల్లిలోని ఇంటి వద్ద టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై మోహన్ బాబు దాడి చేసిన సంగతి తెలిసిందే.

## తెలుగులోనూ ఘన విజయం ఖాయం

ఇటీవల మలయాళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన చిత్రం 'పని'. హీరో, దర్శకుడు జోజు జార్జ్ నటించిన ఈ సినిమాను తెలుగులో ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో అభినయ కీలక పాత్రలో నటించింది. అమ్ వర్ద్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. రాజవంశీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహ రిస్తున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు డైరెక్టర్ వీరశంకర్, తెలుగు ఫిలించాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. ప్రొడ్యూసర్ సిజో వడక్కన్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంతో జోజు జార్జ్, అభినయ వంటి మంచి ఆర్టిస్టులతో పనిచేసే అవకాశం కలిగింది. ఈ సినిమా మలయాళం, కన్నడ, తమిళంలో మంచి విజయం సాధించింది. తెలుగులోనూ అలాంటి విజయాన్నే సాధిస్తుందని ఆశిస్తున్నా' అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజ వంశీ మాట్లాడుతూ,'ఇదొక మంచి థ్రిల్లర్ సినిమా. 2 గంటల పాటు ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేస్తుంది. జోజు జార్జ్ నటిస్తూ అద్భుతంగా రూపొందించారు. ఇలాంటి సినిమా చేయాలంటే ధైర్యం ఉండాలి' అని అన్నారు. 'ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం ఆనందంగా ఉంది' అని నటి అభినయ చెప్పారు.

## ఏప్రిల్ నుంచి అల్లు అర్జున్ త్రివిక్రమ్ మూవీ షూటింగ్




బాక్సాఫీస్ దగ్గర కూడా తాను ఐకాన్ స్టారే అని అల్లు అర్జున్ 'పుష్ప 2 ది రూల్'తో మరోసారి నిరూపించుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ ప్రపంచవ్యాప్తంగా అద్భుతంగా కలెక్షన్స్ ను రాబడుతోంది. ఇప్పటికే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.922 కోట్లను రాబట్టి.. అత్యంత వేగంగా ఈ మైలురాయిని సాధించిన భారతీయ చిత్రంగా 'పుష్ప 2' నిలిచింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు బన్నీ తర్వాత చేయబోయే సినిమా పై అంచనాలు విపరీతంగా పెరిగాయి. అల్లు అర్జున్.. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో తన కొత్త ప్రాజెక్ట్‌ను ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. కాగా సంక్రాంతి పండుగ తర్వాత బన్నీ, -త్రివిక్రమ్ సినిమా అనౌన్స్ మెంట్ వీడియో రాబోతుంది. ఆ వీడియో మేకింగ్ పై ప్రస్తుతం త్రివిక్రమ్ దృష్టి పెట్టారు. అయితే 2025 ఏప్రిల్‌లో ఈ సినిమా షూట్ ప్రారంభం కావచ్చు అని టాక్. 'పుష్ప 2' భారీ హిట్ తర్వాత కథ విషయంలో త్రివిక్రమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే నటీనటుల ఎంపికలో కూడా మార్పులు చేయబోతున్నారు. ముఖ్యంగా బాలీవుడ్ నటీనటులతో పాటు తమిళ, – కన్నడ నటీనటులు కూడా ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తారట. కాగా జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో వంటి సూపర్ హిట్‌ల తర్వాత, అల్లు అర్జున్ – త్రివిక్రమ్ మరోసారి జత కట్టారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్ కలిసి ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాకి సంగీత దర్శకుడు తమన్ సంగీతం అదించబోతున్నాడు.

## ఈ నెలాఖరున 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు శంకర్ ఇద్దరి కెరీర్‌లో 15వ సినిమాగా చేస్తున్న లేటెస్ట్ చిత్రం గేమ్ ఛేంజర్. భారీ అంచనాల నడుమ 2025లో విడుదలవుతున్న పాన్ ఇండియా మూవీ ఇది. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. ఇక సినిమా రిలీజ్‌కి సరిగ్గా నెల మాత్రమే ఉన్నప్పటికీ ట్రైలర్‌పై ఇంకా ఎలాంటి అప్డేట్ ని మేకర్స్ అందించలేదు.అయితే ఈ సినిమా ట్రైలర్‌ని ఈ నెలాఖరున రిలీజ్ చేయనున్నారని తెలిసింది. మాములుగా ఇతర బిగ్ స్టార్స్ సినిమాల ట్రైలర్స్ ఒక నెల ముందే లేదా 15 రోజుల ముందే విడుదల చేసేస్తున్నారు. మళ్ళీ సినిమా రిలీజ్ ముందు రెండో ట్రైలర్ కూడా విడుదల చేస్తున్నారు. ఇక మన దేశంలో మాత్రమే కాకుండా యూఎస్‌లో ఉన్న ప్రవాస తెలుగు ప్రజలు సహా నార్త్ ఆడియెన్స్ కూడా గేమ్ ఛేంజర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే యూఎస్‌లో గేమ్ ఛేంజర్ బుకింగ్స్‌పై ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ వచ్చేసింది. అక్కడ ఈ చిత్రాన్ని శ్లోక ఎంటర్‌టైన్‌మెంట్స్ వారు భారీ లెవెల్లో రిలీజ్ చేస్తున్నారు. అక్కడ ఈ చిత్రం డిసెంబర్ 14 నుంచి బుకింగ్స్ ఓపెన్ చేసుకోబోతుందట. ఇక ఈ సినిమా నుంచి విడుదలైన 'నానా హైరానా' పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది. అయితే ఈ పాటను న్యూజిలాండ్‌లో 6 రోజుల పాటు చిత్రీకరించారు. దాదాపు 10 కోట్ల బడ్జెట్‌తో ఈ పాటను తెరకెక్కించారని తెలిసింది. తమన్ సంగీతాన్ని అందించిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. ఇక యూఎస్‌లో ఈనెల 21న గేమ్‌ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీగా నిర్వహించబోతున్నారు.





# క్రీడలు



## కోచ్ రమాకాంత్ అచ్రేకర్ అలా ఎందుకు చేశారంటే?



రమాకాంత్ అచ్రేకర్ భారత మాజీ క్రికెటర్లు వినోద్ కాంబ్లీ, సచిన్ టెండూల్కర్‌ల చిన్ననాటి కోచ్. వినోద్ కాంబ్లీ ప్రకారం, రమాకాంత్ అచ్రేకర్ తొలి రోజుల్లో సచిన్ కంటే తక్కువ ప్రాక్టీస్ చేయించేవాడు. వినోద్ కాంబ్లీని అచ్రేకర్ ఇలా ఎందుకు ఇలా చేశాడో తెలుసా? భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్నాడు. వినోద్ కాంబ్లీ ఇటీవల కోచ్ రమాకాంత్ అచ్రేకర్ స్మారక కార్యక్రమంలో తన చిన్ననాటి స్నేహితుడు సచిన్ టెండూల్కర్‌ను కలుసుకున్నాడు. రమాకాంత్ అచ్రేకర్ పరిచయం అవసరం లేని వ్యక్తి. రమాకాంత్ అచ్రేకర్ సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీలకు కోచ్‌గా ఉన్నారు. భారతదేశంలో క్రికెట్‌ను ప్రోత్సహించడంలో, ఆట స్థాయిని మెరుగుపరచడంలో అచ్రేకర్ ఎల్లప్పుడూ ప్రసిద్ధి చెందారు. వినోద్ కాంబ్లీ ఎల్లప్పుడూ తన చిన్ననాటి కోచ్ గురించి తన స్నేహితులకు సంబంధించిన ఒక వృత్తాంతాన్ని చెబుతుంటాడు. అందులో రమాకాంత్ అచ్రేకర్ ఎల్లప్పుడూ కాంబ్లీ కంటే సచిన్‌ను ఎందుకు ఎక్కువగా ప్రాక్టీస్ చేయిస్తాడో వివరించేవాడు. మీడియా కథనాల ప్రకారం, వినోద్ కాంబ్లీ తన స్నేహితులకు ఎప్పుడూ ఒక కథ చెబుతుంటాడు. నిజానికి, రమాకాంత్ అచ్రేకర్ సార్ తనని, సచిన్‌ని తొలిరోజుల్లో ప్రాక్టీస్ కోసం తీసుకెళ్లేవారు. కానీ మైదానానికి చేరుకున్న తర్వాత, సచిన్ మూడు రకాల వికెట్లపై ప్రాక్టీస్ చేస్తూ కనిపిస్తుంటాడు. కాంబ్లీకి ఒక్క వికెట్ మాత్రమే దక్కింది. ఈ విషయాన్ని కాంబ్లీ చాలాసార్లు గమనించాడు. ఆ తర్వాత, ఒకరోజు అతను అచ్రేకర్ సర్‌ని సచిన్‌ని వేర్వేరు వికెట్లపై ఎందుకు ప్రాక్టీస్ చేయిస్తున్నారంటూ అడిగేశాడు. దానికి అచ్రేకర్ సార్ స్పందిస్తూ సచిన్ ఇలాంటి విభిన్న వికెట్లపై ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఉందని, అది నీకు అవసరం లేదని అంటూ సమధానమిచ్చేవాడు. అదే సమయంలో, సచిన్ కంటే వినోద్ సహజంగా ప్రతిభావంతుడైన ఆటగాడు అని అప్పట్లో ముంబై క్రికెట్‌తో సంబంధం ఉన్న చాలా మంది చెప్పేవారు. వినోద్ కాంబ్లీ, సచిన్ టెండూల్కర్ స్కూల్ డేస్ నుంచి కలిసి క్రికెట్ ఆడారు. టెండూల్కర్-కాంబ్లీ కూడా పాఠశాలలో ప్రపంచ రికార్డు సృష్టించారు. శారదాశ్రమ పాఠశాలకు ఆడుతూ వీరిద్దరూ 664 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ భాగస్వామ్యంలో కాంబ్లీ నాటౌట్‌గా 349 పరుగులు చేశాడు. అప్పటి నుంచి ఈ ఇద్దరు ఆటగాళ్లు వెలుగులోకి వచ్చారు. ఆ తర్వాత, ఇద్దరు ఆటగాళ్లు రంజీలలో కలిసి ఆడారు. ఆపై టీమిండియాలో కూడా తమ స్థానాన్ని సంపాదించగలిగారు. కానీ, కాంబ్లీ అంతర్జాతీయ కెరీర్ సచిన్ కంటే ఎక్కువ కాలం నిలవలేకపోయింది.

## స్లోయెస్ట్ సెంచరీతో చిరాకు తెప్పించిన ప్లేయర్

నెమ్మదిగా ఫస్ట్ క్లాస్ సెంచరీ చేసిన ప్రపంచ రికార్డు పాకిస్థాన్‌కు చెందిన ముదస్సర్ నాజర్ పేరిట ఉంది. ఈ రికార్డును బద్దలు బ్రేక్ చేసేందుకు జీత్ రావల్ పోటీపడ్డాడు. కానీ కొద్దిలో దీనిని మిస్ అయ్యాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ జీత్ రావల్ కేవలం ఏడు నిమిషాల వ్యవధిలో నెమ్మదిగా ఫస్ట్ క్లాస్ సెంచరీ చేసిన ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. 551 నిమిషాల 366 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. న్యూజిలాండ్ జట్టుకు దూరమైన జీత్ రావల్ ప్లంకెట్ షీల్డ్‌లో నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ తరపున ఆడుతున్నాడు. సెంట్రల్ స్టాగ్స్‌పై రావల్ సుమారు 9 గంటలపాటు క్రీజులో ఉన్నాడు. ఓపెనర్ జీత్ రావల్ చాలా నెమ్మదిగా సెంచరీ చేసి ఉండవచ్చు. కానీ, అతని నెమ్మదిగా ఇన్నింగ్స్ కారణంగా నార్తర్న్ డిస్ట్రిక్ట్‌ల ఓటమిని నివారించింది. మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగులు మాత్రమే చేసిన రావల్ మ్యాచ్‌ను డ్రా చేయడంలో విజయం సాధించాడు. నార్తర్న్ డిస్ట్రిక్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 204 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీనికి సమాధానంగా సెంట్రల్ డిస్ట్రిక్ట్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 391 పరుగులు చేసి మ్యాచ్ రెండో రోజు 187 పరుగుల బలమైన ఆధిక్యాన్ని సాధించింది. మ్యాచ్‌లో రెండో రోజు నార్తర్న్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌కు క్రీజులోకి వచ్చింది. సెంట్రల్ బౌలర్లను ఇబ్బంది పెట్టే విధంగా రెండో రోజు కూడా రావల్ క్రీజులోకి వచ్చాడు. అతను 396 బంతుల్లో 107 పరుగులు చేసిన తర్వాత మ్యాచ్ నాల్గవ, చివరి రోజున అవుట్ అయ్యాడు. అతని రూపంలోనే చివరి వికెట్ పడింది. రావల్ తిరిగి పెవిలియన్ చేరిన తర్వాత, క్రిస్టిన్ క్లార్క్, నెల్ వాగ్నర్ క్రీజులో కొనసాగారు. రోజు ఆట ముగిసే వరకు నాటౌట్‌గా ఉన్నారు. రావల్ కారణంగా నార్తర్న్ రెండో ఇన్నింగ్స్‌లో 173 ఓవర్లలో ఏడు వికెట్లకు 362 పరుగులు చేసింది. 36 ఏళ్ల రావల్ 215 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దీంతో నాలుగో రోజు లంచ్ తర్వాత సెంచరీ పూర్తి చేశాడు. క్రీజులో 551వ నిమిషంలో 366వ బంతికి 100 పరుగులు పూర్తి చేశాడు.



## అడిలైడ్‌లో జీరో.. మరి గబ్బాలో గర్జించేనా?



బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ - ఆస్ట్రేలియా మధ్య గబ్బా మైదానంలో మూడో మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో విజయంపైనే టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కలలు ఆధారపడి ఉన్నాయి. కానీ, గబ్బాలో విరాట్ కోహ్లీ పేలవమైన గణాంకాలు జట్టును ఆందోళనకు గురిచేశాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో మ్యాచ్ జరగనుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ టీమిండియా ఈ మ్యాచ్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కల చెదిరిపోతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్ కల సజీవంగా ఉంటుంది. దీనికి తోడు గబ్బా వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. కాబట్టి, గతసారి విజయం సాధించిన స్ఫూర్తితో టీమిండియా బరిలోకి దిగాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ గబ్బా మైదానంలో టీమిండియా బ్యాటింగ్ వెన్నుముకగా మారిన విరాట్ కోహ్లీ ఎలా రాణిస్తాడో చూడాలి. నిజానికి ఆస్ట్రేలియాతో జరిగిన ఈ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఒక్క ఇన్నింగ్స్‌లో మాత్రమే సెంచరీ సాధించాడు. మిగిలిన మ్యాచ్‌లలో అతని ప్రదర్శన పేలవంగా ఉంది. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ సాధించాడు. మిగిలిన మూడు ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. ఇప్పుడు దీనికి తోడు గబ్బా మైదానంలో విరాట్ కోహ్లీ గణాంకాలు టీమిండియాను మరింత ఆందోళనకు గురిచేశాయి. గబ్బా మైదానంలో ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన కోహ్లీ 20 పరుగులు మాత్రమే చేశాడు. 2014లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 19 పరుగులు చేసిన కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. అంటే, ఓవరాల్‌గా ఇప్పటి వరకు గబ్బాలో కోహ్లీ 20 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పుడు చాలాకాలం తర్వాత ఈ మైదానంలో ఆడేందుకు కోహ్లీ సిద్ధమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ ఇక్కడ భారీ ఇన్నింగ్స్ ఆడాలనేది అభిమానుల ఆశ.

## టీ20ల్లో టెస్ట్ ఇన్నింగ్స్‌తో చెత్త రికార్డ్



టీ20 అనేది క్రికెట్‌లో బాగా పేరుగాంచింది. దూకుడుతోపాటు బౌండరీల వర్షం కురిపించే ఈ పొట్టి ఫార్మాట్‌లో స్లో బ్యాటింగ్‌ను ప్రదర్శించిన పాకిస్థాన్ జట్టు కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ పేరిట పేలవమైన రికార్డు నమోదైంది. దీంతో పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం. దర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అనవసరమైన రికార్డు సృష్టించాడు. అతను కూడా 74 పరుగులు చేయడం ఆశ్చర్యకరం. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ హెన్రిక్ క్లాసెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన పాక్ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ బాబర్ అజామ్ (0) వికెట్ గా ఔటయ్యాడు. ఈ ప్రారంభ షాక్‌ను నివారించడానికి, మహ్మద్ రిజ్వాన్ జాగ్రత్తగా బ్యాటింగ్‌కు దిగాడు. ఈ వార్నింగ్‌తో దక్షిణాఫ్రికా పేసర్ల ప్రాణాంతక దాడికి ఎదురు నిలిచిన రిజ్వాన్.. పరుగులు చేయడం మరచిపోయాడు. ఫలితంగా పవర్ ప్లేలో 19 బంతులు ఎదుర్కొని 15 పరుగులు మాత్రమే చేశారు. పవర్ ప్లే తర్వాత మహ్మద్ రిజ్వాన్ మొత్తం పరుగులు చేయండి మర్చిపోయాడు. అంతే కాకుండా శక్తివంచన లేకుండా బ్యాటింగ్ చేస్తూ 50 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో రిజ్వాన్ టీ20 క్రికెట్‌లో చెత్త రికార్డునె నెలకొల్పాడు. అంటే, 50 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన కెప్టెన్ గా నిలిచాడు. టీ20 మ్యాచ్‌లో రెండుసార్లు 50o బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మెన్‌గా కూడా అతను అపఖ్యాతి పాలయ్యాడు. గతంలో కెనడాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రిజ్వాన్ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఇప్పుడు మహ్మద్ రిజ్వాన్ మళ్లీ టీ20లో టెస్టు ఆడి భయంకరమైన రికార్డు సృష్టించాడు.

## 3వ టెస్ట్ నుంచి ఆ ఇద్దరిని తప్పించండి



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో మ్యాచ్ డిసెంబర్ 14 నుంచి గబ్బాలో జరగనుంది. దీనికి సంబంధించి ఛతేశ్వర్ పుజారా, పీయూష్ చావ్లా టీమ్ ఇండియాలో అవసరమైన మార్పులను సూచించారు. ఇద్దరు ఆటగాళ్లు ఒక్కో ఆటగాడిని జట్టు నుంచి తప్పించడంపై మాట్లాడారు. అతని స్థానంలో ఎవరిని జట్టులోకి తీసుకోవాలో కూడా చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు కోసం టీమ్ ఇండియాలో మార్పులు చేయాలని పీయూష్ చావ్లా, ఛతేశ్వర్ పుజారా సూచించారు. వీరిద్దరూ భారత జట్టులో ఒక్కో మార్పును కోరారు. టీమిండియా నుంచి ఒక స్పిన్నర్‌ను మినహాయించాలని చెతేశ్వర్ పుజారా సూచించగా, చావ్లా మాత్రం ప్లేయింగ్ ఎలెవన్‌లో ఒక ఫాస్ట్ బౌలర్‌ను తొలగించమని సలహా ఇచ్చాడు. మరొక ఫాస్ట్ బౌలర్‌ను జట్టులోకి తీసుకోవాలని కోరారు. ఇద్దరు క్రికెటర్లు ఏ ఆటగాళ్లను భర్తీ చేయడం గురించి మాట్లాడారు. మూడో టెస్టు నుంచి రవిచంద్రన్ అశ్విన్‌ను తప్పించాలని పుజారా చెప్పుకొచ్చాడు. అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవాలని పుజారా భావిస్తున్నాడు. సుందర్ పేలవ బ్యాటింగ్ కారణంగా మూడో టెస్టులో అతనికి అవకాశం ఇవ్వాలని స్టార్ స్పోర్ట్స్ షో 'ఫాలో ద బ్లూస్'లో పుజారా అన్నాడు. పెర్త్ టెస్టులో సుందర్ నాలుగు వికెట్లు తీయడంతోపాటు 32 పరుగులు తీశాడు. అడిలైడ్ టెస్టు నుంచి అతడిని తప్పించారు. అతని స్థానంలో రవిచంద్రన్ అశ్విన్‌కి అవకాశం కల్పించారు. కానీ, అతను అడిలైడ్‌లో బాల్, బ్యాట్ రెండింటిలోనూ ఫ్లాప్ అయ్యాడు. హర్షిత్ రాణా జట్టులో కొనసాగడం గురించి కూడా పుజారా మాట్లాడాడు. తొలి టెస్టులో 4 వికెట్లు తీసిన హర్షిత్ రెండో టెస్టులో ఘోరంగా ఓడిపోయాడు. 16 ఓవర్లలో వికెట్ పడకుండా 86 పరుగులు చేశాడు. అయితే, హర్షిత్ స్థానంలో మూడో టెస్టులో ఆకాశ్ దీప్‌కు టీమిండియాలో అవకాశం రావాలని పీయూష్ చావ్లా అన్నాడు. న్యూజిలాండ్‌పై ఆకాశ్‌దీప్ మంచి ఆటతీరు కనబరిచారని, ఇప్పుడు అతడికి అవకాశం ఇవ్వాలని కోరాడు. కాగా, అశ్విన్ గురించి పీయూష్ మాట్లాడుతూ.. అతను జట్టులో కొనసాగాలి.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:**బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం, వంటగది, స్టోర్ రూమ్, డార్మెటరీ రూములు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముకాముఖి అయ్యారు. డైనింగ్ హాల్ లో నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంటును వెంటనే మరమ్మత్తులు చేపించి వినియోగంలోకి తేవాలని ప్రదానోపాధ్యాయుడిని ఆదేశించారు. విద్యార్థుల స్నానాలకు వేడినీటి కోసం సోలార్ వాటర్ హీటర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డైనింగ్ హాలు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధన ద్వారా జరుగుతున్న హిందీ పాఠాన్ని పరిశీలించారు. అర్థం అవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్లు పరిశీలించి, విద్యార్థులు కంప్యూటర్ లో ఏవేమి నేర్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితమే కంప్యూటర్ ఉపాధ్యాయులు విధుల్లో చేరారని చెప్పగా మంచి పరిజ్ఞానం సాధించాలని కంప్యూటర్ విద్యార్థుల భవిష్యత్తు కు అత్యంత ముఖ్యమని సూచించారు. అనంతరం 10 పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఫిజిక్స్ పాఠాన్ని విద్యార్థులతో చదివించి అభినందించారు. గ్రంధాలయానికి తాళం వేసి



ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ఓపెన్ చేయాలని, ప్రతి రోజు విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వెళ్ళాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిశుభ్రత పాటించాలనీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వార్డెన్ ను ఆదేశించారు. ఎంతమంది విద్యార్థులు, సిబ్బంది ఉన్నారని హెచ్ ఎం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 190 మంది విద్యార్థులు, 13 మంది సిబ్బంది ఉన్నారని హెచ్ ఎం తెలిపారు.ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తనిఖీ రిజిష్టర్ లో సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు రాజరత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని మనసులో నాటుకోవాలి.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు శ్రీ పి. నారాయణ బాబు గారు అన్నారు.

జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ పద్నాలుగవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు శ్రీ పి. నారాయణ బాబు గారు సూచనలు చేశారు.

జడ్జి గారు మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని

మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి గారు పేర్కొన్నారు

# దుర్ఘటన జరుగక ముందే స్పందించిన అధికారులు




గండీపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 11 డిసెంబర్ 2024మణికొండ కౌన్సిల్ వార్డ్ 5, వార్డ్ 6, వార్డ్ 17 లకు అతి సమీపాన డ్రైనీజీ కవర్ చేయడానికి వేసిన సిమెంట్ దిమ్మే విరిగి రోడ్డుతో సహా కృంగి పోవడం ఈ విషయమై ప్రజాధనం వృధా పేరిట పత్రికలలో వచ్చిన శీర్షిక ప్రకారం మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఎటువంటి దుర్ఘటన జరుగక ముందే సిమెంట్ దిమ్మే వేసినందుకు గాను భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బుద్దోల్ బాబు, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్, శ్రీనివాస్ చారి, రాజు తది తరులు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ అట్టి దిమ్మెను బలపర్చడానికి గాను బుద్దోల్ బాబు నీటితో తడుపుతూ కరసేవ చేయడం జరిగినది. తదుపరి బుదవారపు అంగడి రోజున గోల్డెన్ టెంపుల్ కూడలి మొత్తంగా వీధి వ్యాపారులు ఆక్రమించు కోవడం వలన ట్రాఫిక్ లో చిక్కుకొని ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కుంటున్న దృష్ట్యా అధికారులు ఈ విషయమై ప్రజా సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకోవాలని మనవి.



## బీజేపీ నేతను దారుణంగా హతమార్చిన మావోయిస్టులు

బీజాపూర్ పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో బిజెపి నాయకుడిని మావోయిస్టులు దారుణంగా హత్య చేసారు. బిజెపి నాయకుడు కుడియం మాడేను గొంతు కోసి హత్య చేసారు.బీజాపూర్ జిల్లా పర్సేఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమనపల్లి గ్రామంలో ఘటన జరిగింది. కుడియం మాడే గత కొంతకాలంగా పోలీస్ ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నాడని నేషనల్ పార్క్ ఏరియా కమిటీ పేరుతో మావోయిస్టులు లేఖ వదిలి వెళ్లారు.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు, అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపర్ వైజర్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. మన జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో 4423 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 6 గంటలకు పరీక్షా కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. 17 పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. 17 మంది చీఫ్ సూపర్ వైజర్లు, 37 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్ వైజర్ తో పాటు 17 మంది అబ్సర్వర్లను నియమించామని తెలిపారు. ఐదు రూట్లుగా విభజించి 5 మంది రూటు అధికారులను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ అత్యంత భద్రత మధ్య పోలీస్ ఎస్కార్ట్ తో క్లోస్డ్ వాహనాలలో తరలించాలని తెలిపారు. 10 మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన అభ్యర్థులను స్క్రైబ్స్ గా నియమించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనపు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో రెండు రోజులు పరీక్ష జరుగుతుందని ఉదయం, మధ్యాహ్నం



నిర్వహించనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసేస్తారని అన్నారు. అభ్యర్థులను నిశిత పరీక్ష తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మహిళల తనిఖీ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించాలని తెలిపారు. జిరాక్స్ కేంద్రాలు మూసివేపించాలని స్పష్టం చేశారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డు లేకపోతే అనుమతి ఉండదని తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్ర చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం ను ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లాడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని పేర్కొన్నారు.

అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో ఆర్డినేటర్ వెంకన్న, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలో రామ చంద్రా హతవిధీ అని అల్లాడి పోతున్న ప్రజానీకం




**గండీపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 11 డిసెంబర్ 2024** రాజేంద్ర నగర్ శాసన సభ పరిధిలోని గండీపేట మండలం మణికొండ కౌన్సిల్ అంతర్గతంగా పేరు గాంచిన మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ పరిధి మొత్తం స్థానికంగా నివాసం ఉంటున్న పిల్లలు పెద్దలు వృద్దులు దోమల బెడద తీవ్రతతో తమ తమ ఆరోగ్యాలు మొత్తంగా దెబ్బతిని డాక్టరుల చుట్టు తిరుగుతు బతుకు జెట్కా బండి లాగుతున్న పరిస్థితిలో దోమలో రామ చంద్రా హతవిధీ అని అల్లాడి పోతుంటే సంబంధిత అధికారులు నిద్రావస్థలో జోగుతూ తమకు ప్రజా సంక్షేమం దృష్ట్యా ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని థి సిటీజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు ఆరోపిస్తూ మణికొండ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఒక మచ్చు తునకగా ప్రజలకు ప్రయోజన కరంగా ఉంటుందని, నిత్యం ఉపయోగించడానికి వీలౌతుందని ప్రజల సొమ్ముతో ఖరీదు చేసిన ఫాగింగ్ మెషిన్ లేదా ఫాగర్ యంత్రాన్ని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పు పట్టే దశకు చేరుకునేలా కుప్పి తొట్టిలో పడి వేయడం అత్యంత శోచనీయమని, భాధాకరమని ప్రజలు వ్యధ చెందుతున్నారని ఇట్టి యంత్రం రసాయన ద్రావణాన్ని చక్కటి పొగ మంచు స్ప్రేగా ఉపయోగించడానికి వాడే బహుముఖ పరికరం అని, ఇది తెగులు నియంత్రణ కోసం, పెరుగుదలను పరిమితం చేయడం కోసం, వాసన నియంత్రణ కోసం ఉపయోగించ బడుతుందని, ఉపరి తలాలను శుభ్రపరిచే సాధనంగా ఇది బాగా ప్రాచుర్యం పొందిందని, ఇట్టి యంత్రం యొక్క విలువ తెలుసో తెలియకో కాని సంబంధిత అధికారులు అట్టి యంత్రాన్ని ప్రజా సంక్షేమ ప్రయోగానికి ఉపయోగించక గమ్మున కాలం గడపడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థ నుండి పూర్తిగా మేలుకొని బహుళార్థక ఉపయోగకర పరికరాన్ని ప్రజలకు మేలు చేసే విధంగా వాడుతూ అధికారులు మెసులుకోవాలని తమ పని తీరును మార్చు కోవాలని ప్రజా ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రజల మద్దతుతో అందె లక్ష్మణ్ రావు అధికారులను వినమ్ర పూర్వక వినతి గావిస్తున్నాడు.

## కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఐ.టి.ఆధారిత సేవలను బలోపేతం చేయాలి జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి






ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 : మంచిర్యాల జిల్లాలోని అన్ని పి.ఎ.సి.ఎస్.లు కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసి ఐ.టి.ఆధారిత సేవలను సంఘ సభ్యులు,సభ్యేతరులకు అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి అన్నారు.బుధవారం కె.సి.టి.సి. -వరంగల్ ప్రిన్సిపల్ ఎల్.యాకూబ్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్లో సి.ఎస్.సి. అంశంపై పి.ఎ.సి.ఎస్. ఉద్యోగులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సౌకర్యాలను కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందిపుచ్చుకొని పౌర సేవలను గ్రామ ప్రజలకు విస్తారంగా అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని తెలిపారు.సహకార సంఘాలు సి.ఎస్.సి. కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఐ.టి. ఆధారిత సేవలను అందించి ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ తృప్తి రోహిత్,బ్యాంక్ సి.ఈ.ఓ.సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ మూర్తి, అధికారులు, పి.ఎ.సి.ఎస్. సిబ్బంది,సీనియర్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప



**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి:**రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పుంటికూర శంకరయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..



**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి**నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామానికి చెందిన కుక్కల పిచ్చయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కొప్పు వెంకన్న కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## బుద్ద భాగ్యరాజు ఇంట్లో అయ్యప్ప స్వాములకు బోజన తాంబూలాలు.

### అయ్యప్ప స్వామి పూజ, హారతి కన్నె స్వాములకు పాదపూజ





**తూప్రాన్, డిసెంబర్, 11 ప్రాజబలం న్యూస్** :-ఏకాదశి పర్వదినం సందర్భంగా తేది 11 డిసెంబర్ 2024 బుధవారం రోజు ఉదయం బుద్ద స్వర్ణలత భాగ్యరాజు స్వామి అయ్యప్ప పూజ హారతి, స్వామి పాదం, భిక్ష, తాంబూలం ఇచ్చి అయ్యప్ప స్వాములతో ఆశీర్వాదం తీసుకున్నారు. బుద్ద భాగ్యరాజు స్వామి ఇంట్లో బుధవారం ఉదయం అయ్యప్ప స్వాములకు (భిక్ష) బోజన తాంబూలాలు ఏర్పాటు చేసి ముందుగా అయ్యప్ప స్వామి పూజ, హారతి, కన్నె స్వాములకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి బుద్ద స్వర్ణలత, అయ్యప్ప స్వాములు కుమ్మరి రమేష్ స్వామి, బాబు స్వామి, మామిండ్ల అనిల్ స్వామి, ఆకుల మహేష్ స్వామి, బక్క సాయి కుమార్ స్వామి, కనకరాజు స్వామి, ఆకుల సాయిరాం స్వామి, వినీత్ రెడ్డి స్వామి, కే.శివ స్వామి, శ్రీశైలం స్వామి, బీబీపేట సత్యనారాయణ స్వామి, ఆనంద్ స్వామి, సివిల్ స్వాములు కైలాష్ రాంచంద్రం గుప్త, అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ భాయ్, గరిగే నర్సింగ్ రావు, యాదగిరి, బల్ రాంరెడ్డి, మంజు బేకరి గడ్డమీది నాగరాజు గౌడ్, తాటి విశ్వం, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్, దశరథ ప్రాజప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి...

### – ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ



**హుజురాబాద్ ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 11** మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారిగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో భౌతికదాడులకుపాల్పడడం సరైంది కాదని ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏబూసి. సంపత్ లు పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, అలాంటి మీడియా ప్రతినిధులపై దాడీ చేసిన మోహన్ బాబు మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

## విజయవాడలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టుకు హాజరైన తెదేపా నేతల బృందం

విజయవాడలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టుకు తెదేపా నేతల బృందం హాజరయింది. ఏపీ మంత్రి అచ్చన్నాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు హాజరయ్యారు.2007 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ నేతల అనంతపురం – ఓబులాపురం అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్లిన నేపథ్యంలో తెదేపా నేతలపై కేసులు నమోదయ్యాయి.

## హైదరాబాద్ లో బై కానీ శ్రీనివాస్ యాదవ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాబలం)** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ రాధా దంపతుల కూతురు నిషిత శ్రీనివాస్ కేబి శ్రేయస్ ల వివాహ వేడుకలో డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఉదయం హైదరాబాదు లో పరిణయం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానంతరం పలువురు యాదవ రాష్ట్ర నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన యాదవుల సమావేశంలో ఈ ప్రభుత్వంలో యాదవులకు జరిగిన అన్యాయం గురించి, తదుపరి తీసుకుపోయే చర్యల గురించి మాట్లాడు కున్నారని తెలిసింది యాదవులంతా ఐక్యంగా లేకపోతే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని, ఇకనైనా మన హక్కుల గురించి పోరాడాల్సిన అవసరం ఉందని తెలిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండిజిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ఫతేమహమ్మద్,తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూరి శివయ్య, డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు మరియు తదితర యాదవ ప్రముఖులు పాల్గొన్నారుమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, పోలేబోయిన నర్సయ్య, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు, మెదక్ మలిశెట్టి.

బాపు వరంగల్ బొజ్జ రవీందర్ యాదవ్ రంగారెడ్డి సదానందం కరీంనగర్ ఓదెలు వెంకటనరసయ్య యాదవ్ గుంటి శ్రీను, శతకోటీ రవి,తొడేటి లింగరాజు తదితరులు పాల్గొన్నారు

## కనపర్తి గ్రామంలో కళాకారుల వేదిక గ్రామశాఖ కమిటీ నియామకం..



**వీణవంక ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 11**వీణవంక మండలం కనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక ఆధ్వర్యంలో గ్రామశాఖను బుధవారం రోజున ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా చుక్కల రవీందర్,ఉపాధ్యక్షుడిగా బొల్లు సదానందం,కర్నె తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి తిరుపతి,కోశాధికారిగా ముంజ రవీందర్ ను ఎన్నుకున్నట్లు జమ్మికుంట మండల కళాకారుల వేదిక అధ్యక్షుడు వేముల అశోక్,ఉపాధ్యక్షుడు రంగు లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి కళాకారులు సమాజంలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.గ్రామ శాఖ కమిటీకి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బోల్ల కొమురయ్య,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు, కోశాధికారి తాళ్లపల్లి సంపత్, సీనియర్ కళాకారులు హుస్సేన్ నాయి,పడాల సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారిగా రౌఫ్గాన్ బాధ్యతలు స్వీకరణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 :** మంచిర్యాల జిల్లా సంక్షేమశాఖ అధికారిగా రౌఫా?న్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబును అరెస్టు చేయాలి!

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి!! టీయుడబ్లుజె(ఐ జేయు)



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి డిసెంబర్ 11 హైదరాబాదులో జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు అతని అనుచరులు భవనశాలపై కట్టని చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్ పిలుపుమేరకు ఆందోళన చేపట్టామని జిల్లా అధ్యక్షుడు యాదగిరి వివరించారు. మోహన్ బాబు కుటుంబ తగాదాలు బయటికి వచ్చినప్పుడు మాత్రమే మీడియా అతని నివాస ప్రాంతానికి చేరుకున్నదని అన్నారు. మీడియాను నియంత్రించే హక్కు ,దాడి చేసే హక్కు మోహన్ బాబుకు గాని ఇతరులకు గాని లేనేలేదని ఆయన అన్నారు. ఇలాంటి దాడుల వల్ల జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే ..సహించేది లేదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్టు రంజిత్ టీవీ5 వీడియో జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు సమాజ హితానికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం ప్రతి ఒక్కరికి ఫ్యాషన్ గా మారిందని విమర్శించారు మీడియాతో మాట్లాడేటప్పుడు సంయమనంతో వ్యవహరించాల్సింది పోయి నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరానిదని అన్నారు ఇలాంటి దాడులు పున రావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మోహన్ బాబును, అతని అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ విచక్షణ కోల్పోయి వ్యవహరించిన మోహన్ బాబుపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలి..జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి ...అంటూ నినాదాలు చేశారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మమ్మద్ సిద్ధిక్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, బాల ప్రసాద్ యోగానంద రెడ్డి ,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, మతిన్ ,డేవిడ్, దండు ప్రభు,నాగరాజు గౌడ్, సునీల్, శ్రీరామ్ శేఖర్, శ్రీనివాస్ , పుట్నాల లక్ష్మణ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరి ఫ్, సంతోష్ హరి,శివ , కృష్ణ, పవన్ యూసుఫ్, ఆమేర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు.



## ఈ నెల 13న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి** డిసెంబర్ 11 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10:30 గంటలలకు నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కిమ్స్ ఫౌండేషన్ రిసర్చ్ సెంటర్-సికింద్రాబాద్ సంస్థలో హైదరాబాద్లో పని చేసేందుకు 20-జనరల్ డ్యూటీ అసిస్టెంట్, 20-హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ పోస్టు కొరకు ఎస్.ఎస్.సి.ఉత్తీర్ణులై ఇంటర్ పాస్/ఫెయిల్, హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టు కొరకు డిగ్రీ పూర్తి చేసి 18-29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 8247255859, 8019816641, 9110368501 లో సంప్రదించవచ్చని, అర్హత గల అభ్యర్థులు సకాలంలో జాబ్ మేళా కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అయ్యప్ప స్వాముల ఆందోళన

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అయ్యప్పస్వాములు ఆందోళనకు దిగారు. అయ్యప్పస్వామి దీక్షలో వున్న జర్నలిస్టు రంజీత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేసారు.



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించిన మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులుజూన్ 2, 2015 నాడు మంత్రి హెూదాలో ఈ తెలంగాణ తల్లి విగ్రహాన్ని హరీష్ రావు గారు, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లతో కలిసి ఆవిష్కరించారు.

# 14న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు

### రాజీమార్గమే రాజామార్గం

### పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 :** రాజీమార్గం రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని,రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.ఐపిఎస్ ఐజి అన్నారు. ఈ మేరకు బుధవారం రోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు,పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వరి కొయ్యలు కాల్చొద్దు కలియదున్నండి

## వరి కొయ్యల దహనంతో నేలకు, పర్యావరణానికి తీవ్ర అనర్థాలు స్పష్టం చేస్తున్న నిపుణులు రైతుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాచరణ



**జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి డిసెంబర్ 11** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆబాది గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోంది. వరికోతలకు యంత్రాలను వినియోగిస్తుండడంతో పొలాల్లో ఎత్తయిన కొయ్యలు మిగిలిపోతున్నాయి. రెండో పంట వేసేందుకు వీలుగా.. వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి.. కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డక్సైడ్ గాలిలో కలుస్తోందని.. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కారణాలు నష్టాలు

యంత్రాలు.. వరిని మొదలు భాగంలో కాకుండా 300 సెంటీమీటర్ల ఎత్తుతో కోస్తున్నాయి. దీంతోపాటు గడ్డి అక్కడే పడిపోతోంది పశువుల మేత కోసం ఎండుగడ్డిని, కట్టలు కట్టే ప్రక్రియ సరిగా సాగక 50 శాతం పొలంలోనే ఉండిపోతోంది. ఎకరాకు 2 టన్నుల మేర అలా పొలంలో మిగిలిపోతోంది. ఈ తరుణంలో అధిక శాతం రైతులు గడ్డిని, కొయ్యలను తగలబెడుతున్నారు. కొయ్యల దహనం వల్ల తదుపరి పంట సీజను సాగు సజావుగా సాగుతుందని బావిస్తున్నారు.. వరికొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయి. ఇతర పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు ప్రమాదాల భారిన పడుతున్నారు. గత ఏడాది ఒక రైతు చనిపోయారు.

నిపుణులు ఏం చెబుతున్నారంటే...

ఢిల్లీలో చలికాలంలో తీవ్రమవుతున్న వాయు కాలుష్య సమస్యకు వచ్చిన పంజాబ్, హరియానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడమే కారణమనే విషయం తెలిసిందే. రాష్టంలోనూ ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. భూసారం తగ్గడంతో పాటు.. నేల పొరల్లో తేమశాతం అవిరై దిగుబడులపై ప్రభావం పడుతుందని స్పష్టంచేస్తున్నారు. “వరిని కోసిన వెంటనే నేలలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వల్ల కొయ్యలు మట్టిలో కలిసి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో నేలలో పగుళ్ల వచ్చి.. వర్షపు నీరు నేలలోకి ఇంకుతుంది. తద్వారా నేల కోతకు గురికాదు. తదుపరి నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు.. ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్పేట్ వేయడం వల్ల కొయ్యలు తొందరగా కుళ్లి సేంద్రియ పదార్థంగా మారుతుంది. దీంతో దిగుబడి సైతం పెరుగుతుంది. టన్ను వరిగడ్డి పెరగడానికి భూమి నుంచి 6.2 కిలోల నత్రజని, 11 కిలోల భాస్వరం, 16.9 కిలోల పొటాషియంతో పాటు సూక్ష్మపోషకాలు అవసరం వరికొయ్యలను భూమిలో కలిపిదున్నడం వల్ల ఈ పోషకాలన్నీ తిరిగి నేలకు చేరతాయి. లేదంటే పంట వ్యర్థాలను కంపోస్ట్ పద్ధతితో సేంద్రియ ఎరువుగా మార్చవచ్చు” అని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి వివరించారు.

రైతులకు అవగాహన కల్పిస్తాం

రైతులు వరి వంట కోశాక.. కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం. వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని అవగాహన కలిపిస్తున్నాం .

ఈ కార్యక్రమంలో రైతులు కొమురయ్య, రవీందర్, విద్యార్థినిలు వాసవి, ప్రవళిక ,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి , సాత్విక పాల్గొన్నారు.

# రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 11:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నేపథ్యంలో హైదరాబాద్ రానున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం పనికిరాదని మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్ లోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఉండనున్నందున అందుకు సంబంధించిన వివిధ ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారుతో కలెక్టరేట్ లోని విసి హాల్ లో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతియేడు మాదిరిగా రాష్ట్రపతి శీతాకాల విడిదికి ఈనెల 17వ తేదీన హకీంపేట ఎయిర్పోర్టులోకి వచ్చి అక్కడ నుంచి బొల్లారం చేరుకుంటారని అనంతరం 21వ తేదీ వరకు రాష్ట్రపతి నిలయంలో ఉంటారని వివరించారు. రాష్ట్రపతి రానున్న సందర్భంగా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రపతికి ఆహ్వానం పలికేందుకు విఐపిలు వస్తారని అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. రోడ్లు ఎలాంటి గుంతలు, గతుకులు లేకుండా చూడాలని అందుకు అవసరమైన మరమ్మతులు చేపట్టి రోడ్లను బాగు చేయాలని దీంతో పాటు షామియానాలు (టెంట్లు), కుర్చీలు, వేదికకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను చేయాల్సిందిగా రోడ్లు, భవనాల శాఖ అధికారి కి సూచించారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు సైతం ఎక్కడ కూడా చెత్త కనబడకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత కమిషనర్కు సూచించారు అలాగే విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకుగాను అవసరమైన మరమ్మతులు, చర్యలు తీసుకొని నిరంతరాయంగా ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తు సరఫరాను అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ, మల్కాజిగిరి, కీసర ఆర్డీఓలు శ్యాం ప్రకాష్, సైదులు, ఎసిపి రాములు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com